కర్నూలు I నంద్యాల
వార్త
4 జూన్, 2023 ఆదివారం పేజీలు 4


# ప్రతిపక్ష పాత్రలో అధికార పార్టీ కార్పొరేటర్లు

**- సర్వసభ్య సమావేశంలో కార్పొరేటర్ల అసహనం**

**కర్నూలు మున్సిపల్, జూన్ 3, ప్రభాతవార్త:** కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలోని తమ వార్డులలో అరొకర అభివృద్ధి పనులు జరుగుతుండడంతో ప్రజల వద్ద తిట్లు తిట్టించుకుంటున్నామని పనులు చేయలేక, సమస్యలు తీర్చలేక ప్రజల ముందు దోషులుగా ఉన్నామని 90 రోజులకు జరగాల్సిన సమావేశం 120 రోజులకు జరిగితే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయి. సమస్యలు చెప్పిన తరువాతనే ఎజెండా చదవాలని చెప్పిన మేయర్‌కు చెప్పినా పట్టించుకోవడం లేదని అధికార వైసీపీ కార్పొరేటర్ల ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషించారు. శనివారం సుంకేసుల రోడ్డులోని నూతన కౌన్సిల్ హాల్‌లో మేయర్ బి వై రామయ్య అధ్యక్షత జరిగిన సర్వసభ్య సమావేశానికి పాణ్యం, కోడుమూరు ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, డా.జే సుధాకర్, కమిషనరు ఏ భార్గవ్‌తేజ హాజరయ్యారు. సమస్యలపై ఎప్పుడు అడిగినా పట్టించుకోకుండా మేయర్ కమిషనరు దాటవేస్తున్నారని కార్పొరేటర్లు అవేదన, అక్రోశం వ్యక్తం చేశారు. 19 వార్డుకు ఈరెండు సంవత్సరాల్లో 8 కోట్లు నిధులు కేటాయించుకున్నారని తమ వార్డు ప్రజలు కార్పొరేషన్‌కు అన్నిరకాల పన్నులు చెల్లిస్తున్నా వారు అభివృద్ధికి రూ.22 లక్షలు మాత్రమే నిధులు కేటాయించడంపై 12వ వార్డు కార్పొరేటర్ క్రాంతికుమార్ నిలదీశారు. మేయర్ వార్డును వేలెత్తిచూపుతావా అంటూ బి వై రామయ్య క్రాంతికుమార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కార్పొటర్లకు సర్ధిచెప్పడం సభ్యులపట్ల హుందాతనంగా వ్యవహారించాలని మేయర్‌కు సూచించడంతో సమస్య సద్దుమణిగింది. పరిపాలన విధానంలో డిప్యూటి కమిషనరు రమాదేవి అన్ని విధాలుగా వైఫల్యం చెందారని ఆమెను హెడ్‌ఆఫీసుకు సరెండర్ చేయాలని కోరుతూ సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని కార్పొరేటర్లు మేయర్‌కు అందజేశారు. కార్పొరేటర్లు ఏవరి ఫోన్‌చేసినా స్పందిస్తు వారికి అవసరమైన పారిశుద్ధ్య సిబ్బందిని యంత్రాలను ఇస్తున్నామని ఇదంతా అడిషనల్ కమిషనరు మెప్పుకోసమే కొంత మంది కార్పొరేటర్లు ఒక మహిళా డిప్యూటి కమిషనరును బలిపశువును చేస్తున్నారంటూ ఆమె సభ నుంచి బయటకు వెళ్లారు అనంతరం అజెండాలోని 50 అంశాలను ఆర్‌ఐ శ్రీకాంత్ చదివి వినిపించారు.



# పెళ్లి పంజరంలో..చిట్టితల్లులు



'చట్టవిరుద్ధమని తెలిసినా తల్లిదండ్రులు తమ పిల్లలకు పసిప్రాయంలోనే పెళ్లి చేస్తున్నారు. మంచి సంబంధం వచ్చిందని, కట్నకానుకలు లేకుండా దొరికాడని, మేనరికం ఓ కారణమైతే నిరక్షరాస్యత, ఆర్థిక ఇబ్బందులు, ఆడపిల్లంటే అభద్రతాభావం, సెల్‌ఫోన్ చాటింగ్‌లు, టీనేజ్‌లో ప్రేమ మరో కారణంగా తెలుస్తోంది. అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టకపోవడంతోనే బాల్యవివాహాలు జరుగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. ఆధునిక యుగంలో దూసుకుపోతున్నామని ప్రజలు చర్చించుకుంటున్నా..బాల్య వివాహమనే సామాజిక రుగ్మతను ఈనాటికీ రూపుమాపలేకపోయినందుకు తలదించుకోవాల్సిందే. చదవుకుంటూ..ఆడుతూ..పాడుతూ ఎదగాల్సిన ఎంతోమంది చిట్టితల్లులకు పెళ్లి పంజరంలో చిక్కుకొని తల్లిడిల్లిపోతున్నారు. వధువుల ముసుగులో సమిధలవుతున్న చిన్నారి జీవితాల ముందు ప్రభుత్వ యంత్రాంగం, సమాజమూ దోషులే. గ్రామాలు, మారుమూల పల్లెలకే పరిమితమనుకొన్న ఈ జాడ్యం నగరాలకు, పట్టణాలకు పాకిందంటే చిత్తశుద్ధి లోపం ఎక్కడుందో ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉంది."

• వివరాలు 2లో

ఎమ్మిగనూరు, జూన్ 3, ప్రభాతవార్త :

- పట్టణ,పల్లెల్లో పెరుగుతున్న బాల్య వివాహలు
- శిక్షలు కఠినంగా ఉన్నా అమలు కాని వైనం
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఐసిడిఎస్ అధికారులు

**– నిబద్ధత కరువు..!**

బాల్యవివాహల విషయంలో అధికారులకు స్పష్టమైన భాద్యతలు ఉన్నాయి. అయినా ఇప్పటికీ పెద్ద సంఖ్యలో బాల్య వివాహలు జరుగుతుందడానికి నిబద్దత లోపరే ముఖ్య కారణం. ఐసిడిఎస్ విధుల్లో బాల్య వివాహల నిర్మూలన ప్రధాన విధి. సెక్టార్ లెవెల్లో సూపర్‌వైజర్లు, ప్రాజెక్టు లెవెల్లో సిడిపివో ఉంటారు. డివిజన్ స్థాయిలో ఆర్డివో, మండల స్థాయిలో తహశీల్దార్, గ్రామాల్లో వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి బాధ్యులు, పోలీసులు కేసు బనాయించాలి. బాల్య వివాహల నివారణ విషయంలో చైల్డ్‌లైన్, ఐసిడిఎస్, అంగన్వాడీ సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాల్సి ఉంది. కలెక్టర్ స్థాయిలో సమావేశాలు జరుపుతున్నా బాల్య వివాహలపై ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణ కరువైందని చెప్పవచ్చు అంటున్నారు ప్రజలు. ఆర్థికంగా చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్న బాలికలను ఎలాంటి అవకాశాలు ఉన్నాయో చెప్పడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైంది.

### దైవ దర్శణానికి వెళ్లుతు

# ఘోరరోడ్డు ప్రమాదము

- నంద్యాల వాసులు నలుగుమృతి
- 8మంది తీవ్ర గాయాలు

తిరుపతి అసుపత్రిలో చికిత్స పొందుతున్న సెబ్ సిఐ



**నంద్యాల, జూన్ 3 ప్రతినిది :** నంద్యాల పట్టణానికి చెందిన 12మంది దైవ దర్శణానికి వెళ్లుతూ మార్గ మద్యలో రోడ్డు ప్రమాదము జరుగడముతో నంద్యాలకు చెందిన నలుగురు మృతి చెందగా నలుగురి తీవ్రగాయాలుకాగా మిగతా నలుగురు సురక్షితముగా బయటపడ్డారు. వివరాలోకి వెల్లితే నంద్యాలకు చెందిన 12మంది కలిసి తమిళనాడు రాష్ట్రంలో ఉన్న అరుణాచలం అలయంనకు దర్శణానికి తుఫాన్ వాహనము బయలు దేరి వెల్లారు.అయితే వారు ప్రయానికిస్తున్న వాహనమును చిత్తూరు జిల్లాలోని పులిచెర్ల మండలంల ఎంజేఅర్ ఇంజనీరింగు కాలేజి సమీపములో జాతీయ రహాదారిలో రోడ్డు ప్రమాదమునకు గురి అయ్యాయింది.దీనితో అందులో ప్రయానిస్తున్న నంద్యాలకు చెందిన నలుగురు విమల, శివమ్మ, ప్రతాపరెడ్డి,లీలావతి మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి.ఇందులో నంద్యాల సెబ్ సిఐ నాగమణికి తీవ్ర గాయాలు కాగా అమెను తిరుపతిలో అసుపత్రిలో చేర్పించారు. మిగతి మగ్గరి వివరాలు తెలియాల్సి ఉంది.మరో నలుగురు సురక్షింతగా బయట పడినటు అ అక్కడి పోలీసులు సమాచారము అందించారు.

# ఏరువాక..సాగాలిక..

- నైరుతి రాక..పవనాల వీచిక..
- రైతన్న కౌగిలి..నాగలి..
- వరుణుడి పలకరింపుతో ధరణి పులకింత..
- వ్యవసాయ పనులకు శుభారంభం..
- నేడు ఏరువాక పౌర్ణమి...

2లో



**కోసిగి, జూన్ 3, ప్రభాతవార్త**

"మంత్ర యజ్ఞపరా విప్రా సీయజ్ఞాశ్చ కర్షకా..
గిరి యజ్ఞస్థథా గోపా: ఇజ్యోస్మాభిర్గిరిర్వనే"

అని శ్రీకృష్ణ పరమాత్ముడు గోపాలురకు గిరి యజ్ఞం, కర్షకులకు ఏరువాక యజ్ఞంగా, బ్రాహ్మణులు మంత్రజపమే యజ్ఞంలను చేయుదురని తెలుపగా, విష్ణుపురాణం దీనిని ఏరువాక సీతాయజ్ఞమని పేర్కొంటోంది.. ఏరువాక పండుగ అతి ప్రాచీనమైంది.. పూర్వం శ్రీ కృష్ణదేవరాయలు రైతన్నల కృషిని అభినందించి ఏరువాక సమయంలో తగిన రీతిలో రైతులను ప్రోత్సహించినట్లు చరిత్రలు చెబుతున్నాయి.. నాగరికత ఎంతగా ముందుకు సాగినా నాగలి లేనిదే పని జరుగదు..రైతు లేనిదే పూట గడవదు.. అలాంటి వ్యవసాయానికి సంబంధించిన పండుగే ఏరువాక పౌర్ణమి.. దీనినే హలపౌర్ణమి అని కూడా అంటారు.. వైశాఖ మాసం ముగిసి జేష్ట్యం మొదలైన తరువాత వర్షాలు కురవడం మొదలవుతాయి.. ఒక వారం అటూ ఇటూ అయినా కూడా జ్యేష్ట పౌర్ణమి నాటికి తొలకరి పడక మానదు.. భూమి మెత్తబడక మానదు.. అంటే నాగలితో సాగే వ్యవసాయపు పనులకు ఇది శుభారంభం అన్నమాట.. అందుకనే ఈ రోజున ఏరువాక అంటే దుక్కిని ప్రారంభించడం అనే పనిని ప్రారంభిస్తారు..భారతీయ సంస్కృతికి, జీవన విధానానికి వ్యవసాయం మూల స్థంభం లాంటిది.. దానికి తొలి పనిముట్టు నాగలి,. ముఖ్య వనరు వర్షం.. ఆ వర్షం కురిసే కాలం మొదలయ్యేప్పుడు రైతులు కృతజ్ఞతతో జరిపై పండుగ కృషిపూర్ణిమ.. దీనిని హల(నాగలి) పూర్ణిమ, ఏరువాక పున్నమి అనే పేర్లతో పిలవడం జరుగుతోంది... ఏరు అంటే నాగలి అని ఏరువాక అంటే దుక్కి ప్రారంభం అని అర్థాలున్నాయి..వ్యవసాయానికి కావాల్సిన వర్షాన్ని కురపిస్తాడని భావించే ఇంద్రున్ని పూజించడం, నాగలిని పూజించి వ్యవసాయ పనులు మొదలు పెట్టడం జేష్ట్య పూర్ణిమ పర్వదినం విశేషాలు..

**రైతు నేస్తానికి ముస్తాబు:** అన్నదాతలు ఈ పర్వదినాన ఎడ్లు, నాగలి, ఇతర వ్యవసాయ పనిముట్లను పూలు, పసుపు, కుంకుమ, ధూపదీపాలు మొదలైన వాటితో పూజిస్తారు.. ముందుగా ఎద్దులను శుభ్రంగా కడిగి వాటి కాళ్లకు గజ్జలు కట్టి చక్కగా అలంకరిస్తారు.. ఊరు ఊరంతా కదిలి అలా ఎద్దులను, నాగళ్లను తీసుకుని పొలాలకు వెళతారు.. అక్కడ పొంగళ్లను పొంగించి దుక్కి దున్నడం ప్రారంభిస్తారు.. భూమాతను వారి ఇష్టదైవాలను మనసారా స్మరించుకుని పంట దిగుబడి బాగా ఉండాలని ప్రార్థిస్తారు.. అంతటా ఏరువాక పున్నమి పండుగలా జరుపుతారు.. జిల్లా వ్యాప్తంగా కర్షకులు కుటుంబాలలో ఏరువాక పౌర్ణమి ఉత్సాహభరితమైన పండుగ..ఇక ఎద్దులను పూజించే విషయానికి వస్తే తమ కృషికి సాక్షులుగా తమ కష్టాన్ని పంచుకునే నేస్తాలుగా రైతు ముంగిట కనిపిస్తుంటాయి ఎద్దులు.. వీటిని కేవలం మూగజీవాలుగా రైతన్న భావించడు.. అందుకే ఏరువాక పౌర్ణమి రోజు తాను ఎంత హుషారుగా పొలం పనులకు వెళతాడో అదే మాదిరిగా ఎద్దులను అలంకరించి తన తోటి కుటుంబసభ్యులుగానే భావిస్తాడు..భూమిలో చల్లిన ప్రతి గింజా కోటి మొక్కలై వర్ధిల్లాలని, పాడిపంటలతో తమ ముంగిళ్లు మురిసిపోవాలని, అందరూ చల్లగా ఉండాలని నిండు మనస్సుతో ఏరువాకమ్మని కోరుకుంటాడు.. దుక్కి గల భూమి, దిక్కుగల మనిషీ ఎన్నటికి చెడడు అని కర్షకులు గట్టిగా నమ్ముతారు.. ఈ రోజు ఎంత అవసరమొచ్చినా ఎవరికి అప్పు ఇవ్వరు..పంటలు బాగా పండాలని, వర్షాలు బాగా కురవాలని సిరి ధాన్యాలతో ఇల్లు నిండాలని నమ్మిన నేల సస్యశ్యామలం కావాలని కోరుకుంటాడు..

### హోటళ్ళపై విజిలెన్స్

# అధికారుల దాడులు

**- 6 హోటళ్ళకు రూ.2.75 లక్షలు జరిమాన**

**నంద్యాల విద్య, జూన్ 3, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని పలు ప్రముఖ హోటల్స్‌లో శనివారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. రిజీనల్ విజిలెన్స్ అఫీసర్ ఎన్ పూజిత, అడిషనల్ ఎస్పీ అదేశాల మేరకు పట్టణంలోని పలు హోటల్స్, రెస్టారెంట్‌లలో తనిఖీలు చేశారు. నాసిరకమైన ఆహార పదార్థాలతో పాటు మాంసం నిలువచేయడం, అపరిశుభ్రవాతావారణంలో ఆహారం నిల్వ ఉంచడం వంటి అనేక అవకతవకలను కనుగొన్నారు. చాల హోటల్స్‌లో మాంసం నిల్వ ఉండడం, క్లస్టర్లు అనారోగ్యపాలవడం పలు ఫిర్యాదులు ఉన్నతాధికారులకు చేరాయి. దీంతో గతంలో చేసిన దాడులకన్నా ఈసారి దాడులు అధికంగా చేశారు. పట్టణంలో 6 ప్రముఖ హోటల్స్‌కు రూ.2.75 లక్షలు జరిమాన విధించామన్నారు. ఇందులో హైదరబాద్ చెఫ్ రూ.30 వేలు, మహారాజ రూ.60 వేలు, కిచెన్‌గార్డన్ రూ.30 వేలు క్లాసిక్ జైల్ రెస్టారెంట్‌కు రూ.25 వేలు, 9ఆర్ట్ రెస్టారెంట్‌కు రూ.60 వేలు ఆర్‌ఆర్ ప్యారడైజ్‌కు రూ.50 వేలు జరిమాన విధించారు. ఈపరిస్థితులన్నింటికి హోటల్స్ యజమాన్యాలే కారణమని క్లస్టర్లకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.

# లక్ట్రికల్ వాహనాలను వాడి కాలుష్యాన్ని నివారించండి

**నంద్యాల,జూన్ 3,ప్రతినిది :** సమాజములో వాహనాలు వాడకము అదికము కావడముతో వాటి ఉత్పత్తులు కూడా బాగా పెరిగాయని దీనితో వాతావరణ కాలుష్యము అదికమైందని అందుకే ఎలక్ట్రికల్ వాహనాలు వాడి కాలుష్యాన్ని నివారించాలని కలెక్టరు మనజీర జిలాని అన్నారు. శనివారము వైయస్‌అర్ సెంటినరీ హాలు అవరణములో నెడ్ క్యాప్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ బైకు, కార్లను పరిశీలించా వాటికి జెండా ఊపి ప్రారంబించారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ ఎలక్ట్రికల వాహనాల వినియోగము వల్ల వాతావరణములో కాలుష్యం తగ్గి పర్యావరణ పరిరక్షణతో పాటు తగ్గిపోతున్న ఇంధన వనరులను కూడ అదా చేయవచ్చని చెప్పారు .నెడ్ క్యాప్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ బైకులను, కార్లను అయన పరిశీలించారు. వాటి వివరాలను అడిగి తెలుసు కున్నారు. పెట్రోలు డీజల్ నిల్వలు రోజు రోజుకు తగ్గిపోతున్నందున ఇప్పటికే 90శాతము ఇతర దేశాల నుంచి పెట్రోలు దిగుమతి చేసుకుంటున్నామని కలెక్టరు చెప్పారు. ఈ నేపద్యములో ఈ బైకుల వల్ల అర్థిక బారముకూడా తగ్గుతుందన్నారు. నర్యావరణము పెట్రోలు, డీజల్ నిల్వలు ఖర్చు తగ్గుదల వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ బైక్ ,ఈ కార్లను ప్రోత్సహిస్తుందని చెప్పారు. భవిషత్తులో అన్ని పెట్రోలు బంకుల్లో చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు కానున్నట్లు కలెక్టరు వివరించారు. అనంతరము ఎలక్ట్రికల్ కారును కలెక్టరు స్వయంగా నడిపి ఉత్సాహపరచడముతో పాటు బైకు ర్యాలీని జెండా ఊపి కలెక్టరు ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో నెడ్ క్యాప్ జిల్లా కోఅర్డినేటరు వేణుగోపాల్ .లైజన్ అఫీసరు సుబ్బారెడ్డిడిపిఅర్ఓ మల్లికార్జునపాల్గొన్నారు.



# కలెక్టరు దెబ్బకు.. ఎరువులు, పురుగుల దుకాణాలు బంద్

**- వెంటనే దుకాణాలు తెరిపించండి**

**- వ్యవసాయశాఖ అధికారులపై కలెక్టరు ఆగ్రహం**



**నంద్యాల, జూన్ 3, ప్రభాతవార్త:** ఖరీఫ్ ప్రారంభం కావడంతో రైతులు విత్తనాలు, ఎరువుల కోసం కొనుగోలు చేయడం సహజం. నంద్యాల జిల్లా కేంద్రంలో నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాలు పట్టణంలో పలు దుకాణాల్లో విక్రయిస్తున్నారన్న ఫిర్యాదుల మేరకు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ శనివారం బాలాజీ కాంప్లెక్స్‌లోని దుకాణాలపై దాడులు నిర్వహించారు. దారిలో వెళ్త సడన్‌గా ఒకషాపు ముందు అగి తనిఖీ కోసం జిలా కలెక్టరు దుకాణంలోకి వెళ్లారు. రికార్డులను, రిజిష్టర్‌లను పరిశీలించారు. స్టాక్ పరిస్థితిపై అంచనా వేశారు. కలెక్టరు తనిఖీకి వచ్చారన్న విషయాన్ని తెలుసుకున్న మిగిలిన దుకాణాదారులు షట్టర్‌లు మూసివేసి వెళ్లి పోయారు. దీంతో జిల్లా కలెక్టరు వ్యవసాయ అధికారులను పిలిపించి ఎరువుల దుకాణాలు ఎందుకు మూశారు. ఏమి జరుగుతుందన్న విషయాన్ని పరిశీలించారు. వ్యవసాయ అధికారులను హుటాహుటిన రప్పించారు. అధికారులు దుకాణా యజమానులకు ఫోన్ చేసి వెంటనే దుకాణాలు తెరవాలని అదేశించారు. చాలమంది దుకాణాదారులు షట్టర్లు ఎత్తకపోవడంతో పలు అనుమానాలకు దారితీసింది. పట్టణంలో ఎన్ని దుకాణాలున్నాయి. అందులో ఎన్ని పురుగుల మందులు, ఎరువుల మందులున్నాయంటూ ప్రశ్నించారు. వెంటనే వీటిపై పూర్తి నివేదిక అందజేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు.గత ఏడాది నకిలీ విత్తనాలతో లక్షల హెక్టార్లలో వేసిన పంటలు దిగుబడి రాక రైతు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. దుకాణాల్లో ధరల పట్టిక బోర్డులు ఉండవు, బిల్లులు ఇవ్వరు. అనధికార గోడౌన్లలో సరుకు నిల్వ ఉంటుంది. వ్యవసాయ అధికారులు వాణిజ్యపన్నుల శాఖ అధికారులు ప్రతిఏడాది భారీగా మామూళ్లు ముట్టుతుండడంతో తనిఖీలు చేపట్టడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో కలెక్టరు ఈ ఖరీఫ్ సీజన్‌లో నాణ్యమైన విత్తనాలు అందించాలని అధికారులను అదేశించినప్పటికి వ్యవసాయ అధికారులు పట్టించుకోకపోవడం విశేషం. కౌన్సిలర్ ఖండేశ్యాంసుందర్‌లాల్ సచివాలయంలో వాలంటీర్ సరిగా పనిచేయడం లేదని ఫిర్యాదు చేశారు. సమస్యను పరిష్కరిస్తానని కలెక్టరు హామి ఇచ్చారు.

**నకిలీ విత్తనాలు అమ్మితే పిడియాక్టు:** పట్టణంలోని పలు ఎరువుల దుకాణాల్లో శనివారం జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అకస్మీక తనిఖీలు చేపట్టారు. బాలాజీ కాంప్లెక్స్‌లోని విజేత ఫెస్టిసైడ్స్, ఆర్‌కె ఎంటర్ ప్రైజెస్ ఎరువుల దుకాణాలు తనిఖీ చేశారు స్టాక్ రిజిస్ట్రర్‌లు, బిల్లు బుక్కులు, పురుగల మందుల లైసెన్సులు, ట్రేడ్ లైసెన్సులను కలెక్టరు పరిశీలించారు. నకిలీ విత్తనాలు అమ్మితే కోరఢా ఝుళిపించాలని, పిడియాక్టు అమలు చేయాలని వ్యవసాయ అధికారులకు అదేశాలు ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. ఎన్‌జిఓ కాలనీలో ఉన్న మున్సిపల్ పాఠలలో జరుగుతున్న నాడు నేడు పనులు పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ వ వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రాగి కోసం మోటరు వైర్లు దొంగతనం..

**- చేతికి రాని బోర్లు..నష్టపోయిన రైతు..**

**కోసిగి, జూన్ 3, ప్రభాతవార్త :** దొంగతనానికి ఏది అడ్డులేదని చెప్పవచ్చు.. పొలంలో విద్యుత్ మోటరుకు ఉన్న వైర్లను తొలగించి అందులో ఉండే రాగి తీగలను దొంగలించిన సంఘటన చోటు చేసుకుంది.. బాదిత రైతులు పెండేకంటి నరసన్న, పెండేకంటి రాముడులు తెలిపిన వివరాల మేరకు.. కోసిగి గ్రామ సమీపంలోని మార్లబండ ఆంజినేయస్వామి దేవస్థానం సమీపంలో తమ పొలాలు ఉన్నాయని, ఈ పొలాలలకు అవసరమైన నీటికోసం వ్యవసాయ బోరును వేసుకుని విద్యుత్ మోటరును బిగించడం జరిగిందన్నారు.. ఈ మోటరుకు ఉన్న తీగలలో రాగి వైర్ ఉండడంతో గమనించిన దొంగలు ఈ మోటరును బయటికి తీసి విద్యుత్ వైర్‌లను తొలగించి అందులో ఉండే రాగి తీగలను తీసుకుని వెళ్లారు.. రాగి తీగలను తీసుకున్న తరువాత దానిని బోర్‌లో వేయడంతో బోర్ చెడిపోవడమే కాకుండా బయటికి తీయడంతో బోరు పనికి రాకుండా పోయిందని వాపోయారు.. ఖరీఫ్ సమయంలో పొలంలో విత్తు విత్తుకుని దానికి అవసరమైన నీటిని ఉపయోగించుకోవాలని ప్రయత్నించి సమయంలో దొంగలు ఇలా బోర్‌ను చెడగొట్టి విద్యుత్ వైర్‌నుండి తీగలను దొంగలించి తమకు తీరని నష్టం కలిగించారని వాపోయారు.. ఇప్పుడు బోర్‌ను మరమ్మత్తులు చేయించుకోవాలంటే సుమారు రూ.50వేలు, విద్యుత్ తీగలను కొనుక్కొవాలంటే రూ.20వేలు అవుతుందని ఆవేదన వ్యక్తం చేసారు.. తమ పొలంలో దొంగతనం జరిగిన విషయాన్ని స్థానిక పోలీసుస్టేషన్‌లో రైతులు నరసన్న, రాముడులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు దొంగతనం జరిగిన సంఘటన స్థలంను పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు. అందరికి అన్నం పెట్టే అన్నదాత పొలానికి చెందిన వ్యవసాయ మోటరును దొంగలించడం మంచిది కాదని, పది మందికి సాయం చేసే రైతుకు తమ వంతు సాయం చేయాలే కానీ ఇలా దొంగతనాలకు పాల్పడి రైతును నష్టాల పాలు చేయరాదని పలువురు సూచిస్తున్నారు..ఏది ఏమైనా ఈలాంటి





దొంగలను పట్టుకుని రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు..

### కార్తికమాసంలో...

# మహకుంభాభిషేకం

**ఏపి ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ**



**శ్రీశైలంప్రాజెక్టు,జూన్03,ప్రభాతవార్త :** శ్రీశైల మహపుణ్యక్షేత్రంలో పీఠధిపతుల సూచనల మేరకు కార్తికమాసం నవంబర్ నెలలో మహకుంభాభిషేకం నిర్వహించడం జరుగుతుందని ఏపి ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పునర్ధుఘాటించారు.శ్రీశైలం మల్లన్న దర్శనార్థమై వచ్చిన ఆయన దర్శనానంతరం విలేఖర్లతో మాట్లడారు.గత నెల మే నెల 12 నుండి 17 వరకు ఏపి రాష్ట్ర దేవదాయ ధర్మదాయశాఖ ఆద్వర్యంలో ఓ మహయజ్ఞంను చేయటం జరిగింది.చండి,రుద్ర,రాజాశ్యామల,సుదర్శనసైత,శ్రీలక్ష్మి మహయజ్ఞం పెద్ద ఎత్తున చరిత్రలోకనివిని ఎరగని రీతిలో దేశ చరిత్రలో ఎక్కడ జరగని రీతిలో వేదాల్లో చెప్పినట్టుగా 8 ఆగమాలు దాంట్లో ప్రదానంగా నాలుగు ఆగమాలు అన్ని కూడా 4యాగశాలలో 108 గుండాల్లో దగ్గర దగ్గర 750 మంది ఋత్వికులతో ఒక్క గోప్ప యజ్ఞంను ప్రభుత్వం తరుపున నిర్వహించడం జరిగింది.ఆ యజ్ఞం నిర్వహించే ముందు నేను శ్రీశైలం వచ్చి మల్లికార్జునస్వామిని, అమ్మవారిని మనసులో తలంచుకోని ఈ యజ్ఞంను విజయవంతం చేయాలని వారి అనుమతి తీసుకోని ఈ యజ్ఞం తలపెట్టడం జరిగింది.యజ్ఞం ముగిసిన తరువాత మళ్లి తరువాత స్వామివారికి కనిపించి ఆ యజ్ఞం విజయవంతం చేసినందుకు ఆ యజ్ఞ శుభ పలితాన్ని రాష్ట్రానికి,రాష్ట్ర ప్రజలకు చెందే విధంగా ఆ భగవంతున్ని కోరుకుంటూ మళ్లి శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు శ్రీశైలం రావడం జరిగిందని తెలిపారు.అదే విధంగా శ్రీశైలంలో మే 25 నుండి 31 వ తేది వరకు మహకుంభాభిషేకం జరిపి ఉత్తర రాజగోపురం అయినటువంటి శివాజీ రాజగోపురం కళశస్థాపన చేసి మహకుంబాభిషేకం చేయాలని తలంచినామని తెలిపారు.యజ్ఞం ఎండకాలంలో చెస్తే భక్తులు ఇబ్బందులు ఉంటాయని అందరి సూచన,సలహ మేరకు నిలుపుదల చేయడం జరిగిందని వివరించారు. శివుడి ప్రతికరమైన మాసం కార్తికమాసంలో నిర్వహిస్తే బాగుటుందని పీఠాదిపతులు,చాగంటి కోటేశ్వరరావు,సామవేద షణ్ముఖశర్మ వారిని సంప్రందించడం జరిగిందని వ్యాక్యనించారు.నవంబర్ నెలలో ఎప్పుడు చేయాలన్నాది మరోమారు వారిని సంప్రదించి తేదిలను ప్రకటించడం జరుగుతుందని చెప్పారు.మహకుంభాభిషేకం అనేది కొంత సమయం పట్టుతుంది కాని మహకుంబాభిషేకం అనేది కార్తికమాసంలో యధావిధిగా జరుగుతుందని అన్నారు.

# పెళ్లి పంజరంలో..చిట్టితల్లులు

(మొదటి పేజీ తరువాయి)

**- బాలలు అంటే ఎవరు..? :** బాల్య వివాహ నిషేత చట్టం-2006లోని సెక్షన్2(ఏ) ప్రకారం 18 ఏళ్లు నిండని అమ్మాయిని, 21 ఏళ్లు నిండని అబ్బాయిని బాలలుగా పరిగణిస్తారు. ఆ వయసు పూర్తవకుండా పెళ్లి చేస్తే సెక్షన్ 2(బి) ప్రకారం బాల్యవివాహం అంటారు. బాలబాలికల(వధూవరుల) సమ్మతి ఉన్నా లేకున్నా పెళ్లి నేరమే. క్రిమినల్ ప్రోసిజర్ కోడ్ (సీఆర్పీసీ) 1973(2ఆఫ్1974) కింద వారంటు లేకుండా ఆరెస్టు చెయవచ్చు.

**- మనోవర్తి పొందొచ్చా..? :** బాల్య వివాహ కేసుల విచారణ జిల్లా కోర్టులో జరుగుతుంది. బాలికకు 18 ఏళ్లు నిండి పునర్వివాహం జరిగే వరకూ మనోవర్తి చెల్లించాలని వరుడిని ఆదేశించవచ్చు. బాలుడు అయితే అతడి తల్లిదండ్రులు చెల్లించాల్సి ఉంటుంది. వివాహ సమయంలో ఇచ్చిపుచ్చుకున్న నగదు, నగలు తదితర వాటిని తిరిగి బాలకకు ఇవ్వాలని..బాలక ఆశ్రయం కోసం కోర్టును కోరితే వసతి కల్పించాలని ఆదేశాలు జారీ చేయవచ్చు.

**- నష్టాలు ఇవే..!** బాల్య వివాహలు సామాజిక దురాచారమే కాకుండా దీనివల్ల బాలికలకు కలిగే నష్టాలు దారుణంగా ఉంటాయి. 18 ఏళ్లలోపు గృహిణులైన బాలికలు ఎక్కువగా కుటుంబ హింసను ఎదుర్కొంటున్నారని సర్వేలు చెబుతున్నాయి. అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి. చిన్న వయసులో గర్భధారణ, రక్తహీనత, అవయవాలు సరిగాలేని పిల్లలు జన్మించడం, లైంగిక వ్యాధులు, గర్భస్రావం వంటి వాటికి గురికావాల్సి ఉంటుంది. లైంగిక హింసకు గురవుతారు. శారీరక, మానసిక వికాసం ఆగిపోతాయి. బాలికలు గర్భం దాల్చిన కేసుల్లో మృతశిశువుల జననం, తల్లి ప్రాణాలు పోయే అవకాశాలే ఎక్కువని ఆరోగ్య సర్వే వెల్లడిస్తోంది.



**- దోషులు..శిక్షలు..**
**జహీర్ ఆహ్మద్ (సీనియర్ ఆడ్వకేట్)**

బాలికను వివాహం చేసుకున్న వ్యక్తి, బాలిక తల్లిదండ్రులు, సంరక్షకులు లేదా బాలికకు బాధ్యత వహించే వ్యక్తులు, బాల్య వివాహం గురిచి తెలిసి ఆపడానికి ప్రయత్నించనివారు, పెళ్లికి హజరైనవాళ్లు, పెళ్లి జరిపించిన, సహకరిచిన, ప్రోత్సహించిన వారు, కోర్డు ఆదేశాలు పాటించనివాళ్లను దోషులుగా పరిగణిస్తారు. బాల్య వివాహ నిషేద చట్టం కింద ఈ కేసులన్నీ విచారణ యోగ్యమానవే కాకుండా బెయిల్ ఇవ్వరు.

-బాలికను పెళ్లి చేసుకున్న వారికి బాల్య వివాహ నిషేద చట్టం 2006లోని సెక్షన్ 9 కింద రెండేళ్ల జైలు శిక్ష లేదా రూ.1లక్ష జరిమాన లేదా రెండూ విధించే అవకాశం ఉంది.

-బాలికతో సంసారం చేయడాన్ని అత్యాచారంగా పరిగణించి ఫోక్సో సవరణ చట్టం 2019లోని సెక్షన్ 4(1) ప్రకారం 10 ఏళ్లకు తగ్గకుండా జైలు శిక్ష,జరిమాన లేదా కొన్ని కేసుల్లో జీవిత ఖైదు.

- పెళ్లి నిర్వహించే వాళ్లు, నిశ్చయించిన వారు, ప్రోత్సహించిన వారికి బాల్య వివాహ నిషేద చట్టంలోని సెక్షన్ 11(1) రెండేళ్ల శిక్ష.

- బాల్య వివాహం గురించి తెలిసి పోలీస్‌లకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వకపోవడం కూడా ఆపరాధమే. దానికి పోక్సో చట్టం 2012లోని సెక్షన్ 17 కింద నేరానికి పాల్పడిన వ్యక్తులతో సమానంగా శిక్ష విధించొచ్చు.

**- ఆరోగ్యపరంగా చాలా ఇబ్బందులు..డాక్టర్ సునిత(స్త్రీ వ్యాధి నిపుణులు)**



సృష్టిలో ఏదైనా సరే నిర్దిష్ట సమయం, ప్రక్రియ తర్వాతే వినియోగానికి సిద్ధమవుతుంది. శరీరంలో కూడా అన్ని అవయవాలు ఎదిగి తగిన స్థితికి వచ్చిన తర్వాతే బిడ్డను మోసే సామర్థ్యం గర్భాశయానికి వస్తుంది. ప్రసవానికి శరీరం సహకరించడంతో పాటు ఆ బేబీ బాగోగులు చూసుకునే మానసిక పరిపక్వత తల్లికి వస్తుంది. లేకుంటే బిడ్డను గర్భంలో మోయడం, ప్రసవం, ప్రసవానంతరం చాలా ఆరోగ్యపరమైన సమస్యలు వస్తాయి. అంగవైకల్యంతో పిల్లలు పుట్టే అవకాశం ఉంది. రుతుస్రావం గురించే పూర్తిగా అవగాహన ఉండదు. ఇక ఆ వయసులో గర్భిణి కావడం వల్ల గర్భస్రావం కావడం, ప్రాణాల మీదకు రావడం జరగొచ్చు. వైద్యులు ఎంత ప్రయత్నించినా చేయిదాటిపోవచ్చు. బాలికలకు ఏది మంచి, ఏది చెడో చెప్పడం ఇంటి నుంచే..అది చిన్నప్పటి నుంచే మొదలవ్వాలి.

- బాల్య వివాహలపై అవగాహన ఏది..?

బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలు నిర్వహించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాల్సిన అధికారులు జాడే కనిపించడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. పట్టణంలో, పల్లెల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మహిళలకు 18 సంవత్సరాలు, పురుషులకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు జరిపించాల్సి ఉందని, బాల్య వివాహాల వల్ల జరిగే నష్టం, చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అధికారులు అటు వైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఐసిడిఎస్ కార్యాలయంలో గత ఏడాది క్రితం ఓ అధికారిణి భాద్యతలు చేపట్టింది. అయితే గత ఏడాది నుంచి బాల్య వివాహలపై ఎటువంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టకపోవడం పట్ల ఈ అధికారిణి పనితీరును ఇట్టే ఆర్థం చేసుకొవచ్చు అంటున్నారు ప్రజలు. అయితే ఐసిడిఎస్ కార్యాలయంలో ఎప్పుడు కుర్చీ ఖాళీగానే దర్శనమిస్తుందని, ఈ అధికారిణి ఎప్పుడు వస్తుందో..ఎప్పుడు వెళ్తుతుందో కూడ ఎవరి ఆర్థం కావడం లేదని కార్యాలయానికి వచ్చే మహిళలు తెలుపుతున్నారు. ఐసిడిఎస్ కార్యాలయంలో విధులు నిర్వహించే అధికారిణితో పాటు మరో కొంతమంది సూపర్ వైజర్లు, వీధులకు దుమ్మాకొట్టి షీకార్లకు తిరుగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది సూపర్ వైజర్లు ఏళ్ల తరబడి బదిలీపై వెళ్లకుండా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఐసిడిఎస్ అధికారిణితో పాటు, సూపర్ వైజర్లను దూర ప్రాంతాలకు బదిలీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ.....



**కర్నూలు క్రైమ్, జూన్, 03, ప్రభాతవార్త :-** మహిళా మల్లయోధులను లైంగికంగా వేధించిన ఎంపీ బ్రిజ్ భూషన్ ను తక్షణమే అరెస్టు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి కె భాస్కర్ డిమాండ్ చేశారు. కర్నూలు పట్టణంలో గోకారి భవన్ నందు నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి కె భాస్కర్ ఐఎఫ్‌టి యూ రాష్ట్ర నాయకులు రంగనాయకులు పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ మాట్లాడుతూ మహిళా మల్లయోధలను లైంగికంగా వేధించి దోషులను కాపాడుతున్న మోడీ షాల ప్రభుత్వం విధాలను వ్యతిరేకించాలని అన్నారు. మహిళా మల్లయోధులు ఏప్రిల్ 23 నుండి ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర సాగిస్తున్న ఆందోళనను పరిష్కరించకుండా దోషులను రక్షిస్తూ న్యాయం కోసం పోరాడుతున్న వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ అరెస్టులు చేయడాన్ని ఖండిస్తూనాం. మహిళా మల్ల యోదుల పోరాటానికి మద్దతుగా నిలబడదాం మహిళా మల్ల యోదుల న్యాయం కోసం దేశ రాజధాని ఢిల్లీలో పోరాడుతుంటే మోది షా ల ప్రభుత్వం నేరస్తులను కాపాడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బేటీ బచావో బేటీ పడావో అంటే ఇదేనా అని ప్రశ్నించారు. దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకోచ్చి బంగారు పథకాలు సాధించిన మహిళా మల్ల యోదులను లైంగికంగా వేధించిన వారిని అరెస్టు చేయకుండా మోడీ షా లు దేశ పురువున ప్రపంచ దేశాలలో దిగదార్చారు. విమర్శించారు. ప్రజాస్వామిక పద్ధతుల్లో నిరసన చేస్తున్న వారిపై లాఠీచార్జి చేసి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. నెల రోజులుగా పోరాడితే కానీ దోషులపై ఎఫ్ఐఆర్‌నమోదు చేయని ఈ ప్రభుత్వం పోరాడుతున్నా వారిపై మాత్రం 7 గంటల్లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా బీజేపి ఎంపి బ్రిజ్ భూషణ్ వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రిం కోర్టు జోక్యం చేసుకోని అతని అరెస్టు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. న్యాయం చేయకపోతే ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు రంగమ్మ ఎల్లమ్మ లక్ష్మీదేవి కవిత ఫాతిమా జ్యోతి ప్రగతిశీల యువజన సంఘం నాయకులు సాయి షేక్షావలి రాము తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయశాఖ పథకాలన్నీ కౌలు రైతులకు అందేలా అవగాహన కల్పించాలి

**- వెల్దుర్తి ఆర్‌బికె-1ని, అంగన్‌వాడీ8వ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కర్నూలు జిల్లా ప్రత్యేకఅధికారి**



**వెల్దుర్తి, జూన్3, ప్రభాతవార్త :** ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వార అందించే పథకాలన్నీ కౌలు రైతులకు అందేలా భూమి యజమానులకు అవగాహన కల్పించాలని కర్నూలు జిల్లా ప్రత్యేకఅధికారి (రవాణా, రోడ్లు, భవనాల) శాఖ కార్యదర్శి, ఐఏఎస్ అధికారి పి. యస్. ప్రద్యుమ్న అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలో శనివారం ఆయన ఆర్‌బికె-1ని, అంగన్‌వాడీ 8వ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌బికెలోని రిజిష్టర్‌లను ఆయన పరిశీలించారు. రైతుభరోసా కేంద్రాల ద్వార అమలవుతున్న పథకాల గురించి ఆయన ఆరా తీశారు. ఆర్‌బికెలోని కియోస్కో యంత్రం ద్వార రైతులకు లభిస్తున్న ప్రయోజనాల గురించి వ్యవసాయాధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కౌలు రైతు కౌలుకార్డు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఏఓ అక్బర్‌బాషకు సూచించారు. రైతులకు రాయితీపై వేరుశనగ విత్తనాలను ఆయన అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడిఓ వరలక్ష్మీ, కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్, తహశీల్దార్ రాజేశ్వరి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్, పిఆర్ ఏఇ సురేంద్రరెడ్డి, డిఏఓ కార్యాలయం ఏఓ అల్లీపీర, వెల్దుర్తి ఏఓ అక్బర్‌బాష, విఏఏలు ప్రమీల, శైలజ, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

**-అంగన్‌వాడీ కేంద్రంలో మౌలికవసతుల కల్పనపై చర్యలు తీసుకుంటాం-కర్నూలు జిల్లా ప్రత్యేక అధికారి ప్రద్యుమ్న** వెల్దుర్తి పట్టణంలోని 8వ అంగన్‌వాడీ కేంద్రాన్ని కర్నూలు జిల్లా ప్రత్యేకఅధికారి ప్రద్యుమ్న ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న సేవలపై ఐసిడిఎస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లల బరువు, ఎత్తులను కొలిచే విధానాన్ని ఆయన పరిశీలించారు. కోడిగుడ్డు సైజు చిన్నగ ఉండడాన్ని గమనించారు. కాంపౌండ్ వాల్, టాయ్‌లెట్ లేకపోవడంపై ఆరా తీశారు. వీటి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్‌అండ్‌బిలోని ఆక్రమణలపై నివేదికలు తన శాఖకు ఇవ్వాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఉమామహేశ్వరి, ఆర్‌అండ్‌బి కర్నూలు ఎస్ఈ నాగరాజు, నందా ్యల ఈఈ శ్రీధర్‌రెడ్డి, ఎస్ఎస్ఏ కర్నూలు పిఓ వేణుగోపాల్, కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్, ఏడిఏ విజయ్‌కుమార్, ఆర్‌అండ్‌బి డిఈలు శివరుద్ర, విజయభారతి, సిడిపిఓ ల్యాక్, తహశీల్దార్ రాజేశ్వరి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, డిటి ప్రవీణ్‌కుమార్, ఏఓ అక్బర్‌బాష, పిఆర్ ఏఇ సురేంద్రనాథ్‌రెడ్డి, ఐసిడిఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ శోభారాణి, అంగ్‌వాడీ సిబ్బంది, ఆర్‌బికె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు..ఏఓ



**ఎమ్మిగనూరు క్రైం, జూన్ 03, ప్రభాతవార్తః** పత్తి, మిరప విత్తనాలు ఎంఆర్పీ ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తే వారిపైఐ సీడ్ యాక్ట్ ప్రకారం చర్యలు తప్పవని వ్యవసాయ సంచాలకులు ఎస్ఎండి. ఖాద్రీ, మండల వ్యవసాయాధికారి ఎన్. వి. మహేశ్వర రెడ్డిలు హెచ్చరించారు. శనివారం స్థానిక కార్యాలయం నందు ఎమ్మిగనూరు విత్తన విక్రయదారులకు సమావేశం నిర్వహించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. విత్తనాలను రైతులకు ఎంఆర్పీ ధర కంటే అధిక అధరలకు విక్రయిస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవన్నారు. సీడ్ యాక్ట్, సీడ్ కంట్రోల్ ఆర్డర్ నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని, లేదంటే లైసెన్స్‌లు రద్దు చేయడం జరుగుతుందన్నారు. బ్లాక్ మార్కెటింగ్ , హోడింగ్ చేసే డీలర్ల పై కఠిన చర్యలు తప్పవన్నారు. విత్తనాలను సరైన స్టోర్స్ నుండి తీసుకొవాలన్నారు. ఈకార్యక్రమంలో డీలర్ల ఆసోసియేషన్ అధ్యక్షుడు సత్యారెడ్డి, దాదాపు 60 మంది డీలర్లు పాల్గొన్నారు.

## ఒడిశాలో జరిగిన రైల్వే ప్రమాద ఘటనపై కేంద్రమే భాధ్యత వహించాలి

:- మృతుల కుటుంబాలకు తక్షణమే రూ.50లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలి
:- రైల్వే ప్రమాదంలో మృతిచెందిన వారికి కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి



**దేవనకొండ, జూన్ 3, ప్రభాతవార్త :** ఒడిశాలో జరిగిన రైల్వే ప్రమాద ఘటనపై కేంద్రమే పూర్తిభాద్యత వహిస్తూ ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి భాదితులపై చర్యలు తీసుకుని మృతుల కుటుంబాలను ఆదుకోవాలని, గాయపడిన కుటుంబాలకు భరోసా కల్పిస్తూ కేంద్రం అండగా ఉండాలని సిపిఐ మండల కార్యదర్శి ఎం నర్సారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం మండల కేంద్రమైన దేవనకొండలో సిపిఐ కార్యాలయం నందు రైల్వే ప్రమాద ఘటనలో మృతిచెందిన వారికి సానుభూతి వ్యక్తం చేస్తూ కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒడిశాలో జరిగిన రైలు ప్రమాద దుర్ఘటనలో మృతిచెందిన వారికి దేవనకొండ సిపిఐ పార్టీ శ్రద్ధాంజలి ప్రకటించడం జరిగిందన్నారు. ఈ ప్రమాదంలో దాదాపు 300మంది దాకా మృతిచెందడం చాలా భాదాకరమన్నారు. మృతుల కుటుంబాలకు సిపిఐ పార్టీ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరారు. మృతుల కుటుంబాలకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లిస్తూ ప్రమాద ఘటనపై తక్షణమే విచారణ జరిపి భాదితులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మనోజ్, రామాంజి, సుల్తాన్, అశోక్, శేఖర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, సూరి, కిరణ్, శేఖర్, కోదండ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం రవాణాపై దాడులు.. రెండు కేసులు నమోదు



**ఆదోనిటౌన్, జూన్03, ప్రభాతవార్త ;** ఆదోని మండలంలోని ఉరుకుంద క్రాస్ రోడ్డు వద్ద బంటకుంట గ్రామానికి చెందిన రాజశేఖర్‌గౌడ్ అనే వ్యక్తి తన మోటార్ సైకిల్‌పై నాలుగు బాక్సుల్లో కర్ణాటక మద్యం రవాణా చేస్తుండగా గుర్తించి అతనిని అరెస్టు చేసి ప్రాపర్టీని స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ శనివారం విలేకరులకు తలెఇపారు. అలాగే ఆదోని పట్టణంలోని సిరుగుప్ప క్రాస్ రోడ్డు వద్ద ఆదోనికి చెందిన లక్ష్మి, ఈరమ్మ, హనుమంతమ్మ, చంద్రావతి అనే మహిళలు నాలుగు బాక్సులు కర్ణాటక మద్యం కలిగి ఉండగా, గుర్తించి వారిని అరెస్టు చేసి ప్రాపర్టీని స్వాధీనం చేసుకునన్నట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని సరఫరా చేసినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐలు శివప్రసాద్, మధుసూదన్‌రెడ్డి, పీసీలు సోమేష్, ఎమ్మిగనూరు బీఎంపీపీ టీం వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి శిక్షణ శిబిరం



**పత్తికొండ, జూన్ 3, ప్రభాతవార్త :** వాలీబాల్ పత్తికొండ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆద్వర్యంలో జిల్లా క్రీడా ప్రాధిపరిక సంస్థ సహకారంతో పత్తికొండ డిగ్రీ కళాశాల అనుమతితో వాలీబాల్ క్రీడా ప్రాంగణం నందు వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో వాలీబాల్ క్రీడా నైపుణ్యాలను గత నెల మే 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు 8సం॥ల నుండి 15సం॥లలోపు క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. శుక్రవారం వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రీడాకారులకు బుల్స్ అండ్ ఈగల్స్ యూత్ సభ్యులకు క్రీడా దుస్తులు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాధురి, ఎస్ఐ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ శిబిరంలో బుల్స్ అండ్ ఈగల్స్ సభ్యులు చిన్న లింగన్న, బాలు, సయ్యద్, వీరు, రంజిత్, విజయ్, కెవికె స్టేడియం వాలీబాల్ కోచ్ ధనుంజయ, మక్తుమ్ వలి, సీనియర్ ప్లేయర్స్ శీను, అంబోజి, సాయి, లక్ష్మణ్, అమీద్ పాల్గొన్నారు.

## పండ్ల తోటలు సాగు చేసే రైతులకు ప్రోత్సాహం

**గోనెగండ్ల జూన్ 3 ప్రభాతవార్త :** మండలంలో వివిధ రకాల పండ్ల తోటలను సాగు చేసి రైతులు ఆర్థికంగా ఎదగాలని ఏపీవో మహమ్మద్‌బాషా, ఇసి ఉస్మాన్ బాషా అన్నారు. శనివారం గోనెగండ్ల మండల పరిధిలోని పెద్దనేలటూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో చేపడుతున్న పనులకు ఉపాధి కూలీలు హాజర్ కావాలని కోరారు. అలాగే రైతులు పండ్ల తోటల పట్ల ఆసక్తిచూపాలని మామిడి, సపోట, జామ, స్వీట్ ఆరెంజ్, లాంటి పండ్లతో పాటు మునగ తోటలను సాగుచేసుకుని ఆర్థికంగా లబ్దిని పొందాలని సూచించారు. ఈ పథకం కింద పండ్ల తోటలను సాగు చేసుకునే చిన్న, సన్నకారు రైతులకు కావాల్సిన మొక్కలను అందజేయడం, రైతులే సొంతంగా మొక్కలను కొనుగోలు చేసుకోంటే దానికయ్యే ఖర్చును అందజేస్తామని తెలిపారు. నెలనెలా ఆమొక్కల నిర్వహణకు అయ్యే ఖర్చులను రెండు నుంచి మూడేళ్ల పాటు అందజేస్తామన్నారు. ఆసక్తి కలిగిన రైతులు వారి గ్రామంలోని సచివాలయాలను కానీ, గోనెగండ్లలోని ఉపాధి హామీ కార్యాలయంలో కానీ సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ టీఏ వీరేష్, సచివాలయం ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

# ఏరువాక..సాగాలిక..

**(మొదటి పేజీ తరువాయి) :** ఈ రోజులన బండ్లను అలంకరించి, టెంకాయలు సమర్పించి మంగళవాద్యాలతో ఊరేగిస్తారు.. కొన్ని ప్రాంతాల్లో కాడికి ఓ వైపు ఎద్దును కట్టి మరోవైపు కాడిని భూజాన వేసుకుని భూమిని దున్నే ఆచారం ఉంది. బియ్యం, బెల్లంతో వండిన పులగాన్ని ఇంద్రుడికి నైవేద్యం పెడుతారు.. ఎడ్లను పరుగెత్తిస్తూ పందేలకు దిగుతారు..జానపద సాహిత్యంలో ఏరువాక పైన ఎన్నో పాటలు ప్రచారంలో ఉన్నాయి..రోజులు మారాయి సినిమాలో కొసరాజు రాసిన 'ఏరువాక సాగారో రన్నోసిన్నన్న..నీ కష్టమంతా తీరెనురో అన్నో సిన్నన్న'.. అలాగే ఈ మట్టిలోనే పుట్టాము..ఈ మట్టిలోనే పెరిగాము..ఈ మట్టిని మించిన దైవం మట్టే కదురా..ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సాహిత్యాలు ఉన్నాయి..

**నాగలికి స్వస్తి..ట్రాక్టర్‌లకు జాస్తీ:** గతంలో రైతులు అశ్వనీ, భరణి కార్తెలలో కురిసె వర్షాలకు ఎద్దులతో భూమిని విత్తు విత్తేందుకు అనుకూలంగా తయారు చేసుకునేవారు.. ఈ సంవత్సరంలో కూడా ఈ కార్తెలలో వర్షాలు కురిసినందున భూమిని ఎద్దులతో, ట్రాక్టర్‌లతో దుక్కులు దున్ని భూమిని విత్తేందుకు సిద్దం చేసుకున్నారు.. గతంలో 80 శాతం నుండి 90 శాతం వరకు రైతులు ఎద్దులతో దుక్కులు దున్ని విత్తడానికి తయారు చేసుకునేవారు..కాగా ప్రస్తుతం వ్యవసాయంలో రైతులు ఎద్దులతో కాకుండా ట్రాక్టర్లతో భూమిని దున్నుతున్నారు..10-20 శాతం రైతులు మాత్రమే ఎద్దులతో వ్యవసాయం చేస్తున్నారు..దీనికి కారణం యువరైతులు కాడి పట్టి సేద్యం చేసే ఓపిక లేదు.. ముఖ్యంగా ఎద్దులు జత రూ.80వేల నుండి రూ.లక్ష వరకు ధర పెరిగాయి..అంతేకాక ఈ ఎద్దులకు అవసరమైన పశుగ్రాసం ఒక ట్రాక్టర్‌కు రూ.10వేలు నుండి రూ.13వేలు పలుకుతోంది.. మరీ ముఖ్యంగా నాగలి, గుంటక, గొర్రు తయారు చేసుకోవాలంటే వేలల్లో ఖర్చువుతోంది..దీంతో యువరైతులు ఎద్దులతో సేద్యం చేసే ఓపిక లేక వ్యవసాయాన్ని వదలి ట్రాక్టర్లలతో భూమిని సాగుకు సిద్ధం చేసుకుంటున్నారు..ఒకప్పుడు ప్రతి సంవత్సరం కనిపించే ఈ సంప్రదాయ పండుగ ఇప్పుడు మెల్లమెల్లగా కనుమరుగవుతోంది..

## గిరిజన మహిళలపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి



**నంద్యాల టెక్కె, జూన్ 03, ప్రభాతవార్త:** కొత్తపల్లె మండలం బలపాలతిప్ప గ్రామానికి చెందిన గిరిజన మహిళలపై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజాసమాఖ్య (జీపీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్ డిమాండ్ చేశారు. నంద్యాల జీపీఎస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్ మాట్లాడుతూ బలపాలతిప్ప గ్రామంలో ఒక వర్గానికి చెందిన వ్యక్తులు మంగళవారం రాత్రి గిరిజనులపై దాడికి పాల్పడ్డారని ఈదాడిలో పురుషులతోపాటు మహిళలపై దాడులు చేయడం దుర్మార్గం అన్నారు. మహిళలు, చిన్నపిల్లలను దుర్భాషలాడుతూ చితకబాది కులం పేరుతో దూషించారని దాడికి దిగారన్నారు. దాడి చేయడంతో బాలయ్య అనే గిరిజనుడి పొట్టలో నుండి పేగు బయటకు వచ్చిందని అలాగే నిమ్మల బాలమ్మ, తిమ్మక్కలను దుస్తులు చించి దాడి చేశారని అన్నారు. దాడికి పాల్పడిన వారిపై ఇంతవరకు పోలీసులు కేసు నమోదు చేయకపోవడం శోచనీయమని ఇప్పటికైనా ఈకేసులో దాడికి పాల్పడిన వారికి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈఘటనపై రాష్ట్ర ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈసమావేశంలో జీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవినాయక్, నాయకులు వెంకటేష్ నాయక్, ఉషారాణి, రవీంద్రనాయక్, విక్రమ్ నాయక్, రామచంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్‌విహార్‌ను తలపిస్తున్న కోడుమూరు పాతబస్టాండు

**- ట్రాఫిక్ ఇబ్బందులతో ప్రజలు - అటు వైపు రాని పోలీసులు**



కోడుమూరు, జూన్ 3, ప్రభాతవార్త : కోడుమూరు పాతబస్టాండు కూడిలిలో రోజు రోజుకి ట్రాఫిక్ సమస్యలు తీవ్రతరం అవుతున్నాయి. ఈ రహదారిని చూస్తుంటే కర్నూలు రాజ్‌విహార్ సెంటర్‌ను తలపించే విధంగా కోడుమూరు పాతబస్టాండు మారిందని చెప్పవచ్చు. పాతబస్టాండు ప్రాంత ంలో ఉదయం నుంచి రాత్రి వరకూ వాహన రాక పోకలతో రహదారులు మూసుకు పోతున్నాయి. ఈ మార్గాన కాలినడక సాగించే పాదాచారుల పరిస్థితులు మరింత దారుణంగా ఉన్నాయి. ఇదే కూడలిలోనే ప్రయాణీకులు ఆర్టీసీ బస్సుల కోసం రోడ్డు ఇరువైపుల వేచి ఉంటున్నా వారికి ఆగిన బస్సులను ఎక్కేందుకు ప్రయాణీకులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఇదే మార్గాన రోడ్డు పక్కనే ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలుపుదల చేయడంతో ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు మరింత తీవ్రతరం అవుతున్నాయి. ఒక పక్క ఆటోలు, మరో పక్క ద్విచక్ర వాహనాలు ఎక్కడ పడితే అక్కడ నిలుపుకోవడం, రోడ్డు ఇరువైపుల చిరు వ్యాపారుల దుఖాణాలతో ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోతున్నాయి. రోడ్డు దాటాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని దాటాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇలా పాతబస్టాండు రహదారులు అంతా మూసుకు పోవడంతో ఈ మార్గాన వెళ్లే వాహన రాక పోకలతో ఏర్పడుతున్న ట్రాఫిక్ ఇబ్బందులు తీవ్రతరం అవుతున్నాయి. ట్రాఫిక్‌పై ఎలాంటి ఆంక్షలు లేక పోవడంతో ఎవరికి వారు రోడ్లపై రాక పోకలు సాగిస్తున్నడంతో ఈ మార్గన ప్రమాదాలు జరగడం అవి సర్వసాధరణంగా మారి పోతున్నాయని చెప్పవచ్చు.

అటు.. వైపు రాని ... పోలీసులు : స్థానిక పాతబస్టాండులో ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీ కావు. అయితే ఈ ట్రాఫిక్ సమస్యలపై స్థానిక పోలీసులు అటు వైపుకు రావడం లేదని వాహన చోదకులు నుంచి విమర్శలు గుప్పిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఈ కూడళిలో వాహన రాక పోకలతో రద్ది మారిన ఈ ప్రాంతం దగ్గరకు స్థానిక పోలీసులు ఎదో ఒక సమయంలో కూడా అక్కడకు రాకపోవడం గమనార్హం. దీంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం సమయాలలో తప్పని సరిగా పోలీసులు రద్దీగా ఉన్న ప్రాంతాలలో పోలీసుల పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలి. ట్రాఫిక్ రూల్స్‌తో వాహనచోదకులు నుంచి భారీగా అపరాద రుసుం వసూలు చేయడంలో చూపించే శ్రద్ద ప్రయాణీకుల ఇబ్బందులపై చపూడం లేదని స్థానిక ప్రజలు పెదవి విరుస్తున్నారు.

## విధుల నుండి తొలగించిన కార్మికులకు వేతనాలు చెల్లించాలి



**నంద్యాల టెక్కె, జూన్ 03, ప్రభాతవార్త:** నంద్యాల మున్సిపాల్టీలో పనిచేస్తున్న 44మంది కార్మికులను హైకోర్టు ఉత్తర్వుల మేరకు వారికి వేతనాలు చెల్లించాలని మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సీఐటీయూ) నాయకులు డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు చేపట్టిన జీపుజాత నంద్యాల పట్టణానికి శనివారం చేరుకుంది. ఈజీపుజాత శ్రీనిధి సెంటర్ నుండి శ్రీనివాససెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఫెడరేషన్ యూనియన్ కార్యదర్శి భాస్కరాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నాగభూషణం, తిరుమలరావు, జిల్లా ఉపాధ్యక్షులు తోటమద్దులు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కేఎండీ. గౌస్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాల్టీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారికి పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగవిరమణ బెనిఫిట్స్‌సౌకర్యాలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని కోరారు. జీఓ 7 ప్రకారం స్కిల్డ్, సెమిస్కిల్డ్ వేతనాలు అమలు చేయాలని, అర్హులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. మున్సిపల్‌పాఠశాలలో పనిచేసే స్వీపర్లను పర్మినెంట్ చేయాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస రద్దు చేసి ఓపీఎస్‌ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి హామీలను నెరవేర్చకుంటే ఛలో విజయవాడ చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు కృష్ణయ్య, రామకృష్ణ, సిద్ధయ్యలతోపాటు మున్సిపల్‌కార్మికులు పాల్గొన్నారు.

## తారు రోడ్డు పనులు ప్రారంభం



**తుగ్గలి, జూన్ 3,ప్రభాతవార్త :** తుగ్గలి మండలం శభాష్‌పురం గ్రామ పంచాయతీలోని పై శభాష్‌పురం నుండి చింతల కొండ గ్రామానికి వెళ్లే తారు రోడ్డు పనులకు పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ సహకారంతో ప్రారంభించడం జరిగిందని సచివాలయ మండల కార్యదర్శి శభాష్‌పురం హనుమంతు పేర్కొన్నారు. శనివారం ఆయన కాంట్రాక్టర్ ఆ గ్రామ ప్రజలతో కలిసి భూమి పూజ చేసి నూతన తారు రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శభాష్‌పురం నుండి పైచింతల కొండకు వెళ్లే రోడ్డు గుంతల మయంగా మారిందని రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి పైచింతల కొండకు వెళ్లేందుకు ఆ గ్రామ ప్రజల ఇబ్బందులను చూసి తారు రోడ్డు పనులకు శ్రీకారం చుట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు గ్రామ పంచాయతీ ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బి గోపాల్,వార్డు మెంబర్ లాలప్ప,వైస్ ప్రెసిడెంట్ చిన్నారమ్మతో పాటు వైసిపి నాయకులు పలువురు పాల్గొన్నారు.

## పొదుపు మహిళలకు పలు రుణసౌకర్యాలు -ఏరియా కో-ఆర్డినేటర్ దానం

**శిరివెళ్ల, జూన్ 3, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పొదుపు మహిళల్లో ఆర్థిక విప్లం సృష్టించేందుకు అనేక రుణ సదుపాయాలను కల్పించిందని వైకెపి ఏరియా కో-ఆర్డినేటర్ దానం పేర్కొన్నారు. మహిళలు, వారి కుటుంబ సభ్యులు, చేతి వృత్తుల వాటి అవకాశాలు, బిజినెస్ వంటి వాటి ద్వారా ఉపాధి పొందుతూ జీవనోపాధి మెరుగుపరుచుకునేందుకు వైయస్ఆర్ క్రాంతి పథకం కింద ఉమెన్ లీడ్ ఎంటర్ ప్రైజేస్ ద్వారా బ్యాంకు లింకేజి ద్వారా రూ.20 లక్షల వరకు రుణ సౌకర్యం కల్పించే వెలుసుబాటు ఉందని ఆయన తెలిపారు. బ్యాంకు లింకేజి కింద రూ.20 లక్షలు, స్త్రీనిధి కింద రూ.50 వేలు, ఉన్నతి పథకం కింద ఎస్సీ, ఎస్టీ మహిళలకు రూ.2 లక్షలు, ఎస్‌హెచ్‌జి గ్రూపులు సామాజిక పెట్టుబడి నిధి తదితర పథకాల కింద మహిళలకు రుణ సౌకర్యాలు కల్పించే వెసులుబాటు ఉందని తెలిపారు. ప్రైవేట్ ఫైనాన్స్ రుణాల వడ్డీ వలలో పడి పొలం, బంగారు,ఆస్తులు తాకట్టిపెట్టి తిరిగి చెల్లించే దారులు కరువై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు గతంలో చుశామన్నారు. నియమ నిబంధనల ప్రకారం వైయస్ఆర్ క్రాంతి పథకంలో ఉమెన్ లీడ్ ఎంటర్ ప్రైజెస్ మహిళాలోకానికి ఒకవరం లాంటిందని ఏరియా కో-ఆర్డినేటర్ తెలియజేశారు.

## ఉచిత వైద్యశిబిరం



**నంద్యాల హాస్పటల్, జూన్ 3, ప్రభాతవార్త:** నంద్యాల ఐఎంఎ సభ్యులు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్‌గా మత్తుమందు వైద్య నిపుణులుగా విశేష సేవలు అందించి గత సంవత్సరం మరిణించారు. ఆయన జ్ఞాపకార్థం స్టేట్ బ్యాంకు కాలనీలో వున్న ఎంఆర్ ఆసుపత్రి అధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈఉచిత వైద్యశిబిరంలో దాదాపు 300 మందికి పైగా వైద్యసేవలు అందించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. అవసరమైన వారికి రక్తపరీక్షలు డా.మాధన్న సతీమణి డా.రాణిప్రమీల కుమారులు గుండెజబ్బుల నిపుణులు డా.ప్రశాంత్, రెడియోలాజి నిపుణులు డా.శ్రీకాంత్‌లు, క్యాన్సర్ స్పెషలిస్టు సర్జన్ డా.హేమంత్, డా.శాంతకుమారి, ప్రసన్న, స్త్రీవ్యాధి నిపుణులు శ్రీలేఖ డా.మాదన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమానికి ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డా.జి.రవికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్ని వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డా.మాదన్న పేదలకు మానవతా దృక్పదంతో వైద్యసేవలు అందించారని ఆయన జ్ఞాపకార్థం ఉచిత వైద్యశిబిరం వారి కుటుంబ సభ్యులు నిర్వహించడం అభినందనీయం అన్నారు. డా.జప్రుల్లా, డా.సహదేవుడు మాట్లాడుతూ డా.మాదన్న వర్ధంతి రోజు ప్రతిసంవత్సరం ఇదేవిధంగా ఉచిత వైద్యశిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని దీనిని ప్రతిఒక్కరు ఆదర్శ ప్రాయంగా తీసుకోవాలని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో స్త్రీవ్యాధి నిపుణులు డా.శివప్రసాద్, డా.మౌలితేజ, డా.ఉషారాణి, చెవి, ముక్కు, గొంతు నిపుణులు, డా.నిర్మలా రాణి, దంతవైద్యులు డా.ప్రశాంత్, డా.ప్రణతీలు శిబిరంలో పాల్గొన్నారు.

## నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్పుకు బిజినవేముల విద్యార్థి ఎంపిక



**నందికొట్కూరు,జూన్ 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలో జడ్.పి.ఎచ్.స్కూల్ విద్యార్థి తలారి నిఖిల్ కుమార్ 2023-24లో 8వ తరగతి నేషనల్ మెయిన్స్‌కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలో 91 మార్కులు సాధించాడు. తనకు తమ పాఠశాల ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రోత్సాహంతో మంచి మార్కులు సాధించానని కుమార్ తెలిపారు. తమ కుమారుడిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిన రైలు ప్రమాదం

**ఆదోని రూరల్,జూన్ 3,ప్రభాతవార్త :** ఒడిస్సాలోని జరిగిన ఘోర రైలు ప్రమాదం దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నీలకంఠప్ప అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వందల మంది ప్రాణాలు నిద్రలోనే ఏమి జరిగిందో తెలియకుండానే మృత్యుఒడిలోకి చేరిపోయారని ఇది చాలా భాదాకరమన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం భాధ్యత వహించాలన్నారు. ప్రస్తుతం ఎంతో పరిజ్ఞానంతో సాంకేతిక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నా ఇలాంటి ప్రమాదాలు జరగడం శోచనీయమన్నారు. రెండు లైన్లు ఎదురెదురుగా వచ్చినప్పుడు సాంకేతిక సహాయంతో అప్రమత్తమై రైళ్ల ఆగిపోయే విధంగా ఇంజన్లను తయారు చేసుకున్నా ఇలాంటి ప్రమాదాలు జరగడం భాదాకరమన్నారు. రైల్వే వ్యవస్థలో సిబ్బంది కొరత వల్ల ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ప్రమాదానికి భాధ్యత వహిస్తూ రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వందేభారత్ రైలును అట్టహాసంగా పలుమార్లు ప్రారంభించిన దేశ ప్రధాని మోడీ భాధ్యత వహిస్తూ రైల్వే శాఖ మంత్రిని పదవి నుంచి తొలగించాలన్నారు. అలాగే ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు రూ.10లక్షలతో పాటు రైల్వేలో ఉద్యోగం కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు దిలీప్ దోకా,రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి మారుతిరావు,పట్టణ ప్రధాన కార్యదర్శి సాయినాథ్,యువజన నాయకులు దేవిశెట్టి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



## సైక్లింగ్‌తో పర్యావరణ పరిరక్షణ



**కర్నూలు విద్య, జూన్ 3, ప్రభాతవార్త:** ప్రతిరోజు సైక్లింగ్ చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావచ్చని డా.అబ్దుల్‌హక్ ఉర్దూ యూనివర్శిటి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు అన్నారు. శనివారం నగరంలోని డా.అబ్దుల్‌హక్ ఉర్దూ యూనివర్శిటిలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ అధ్వర్యంలో ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈమేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు మాట్లాడుతూ ఏప్రిల్ 2018లో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ జూన్ 3ను ప్రపంచ సైకిల్ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఐక్యరాజ్య సమితి ప్రపంచ సైకిల్ దినోత్సవ తీర్మాణంతో రెండు శతాబ్దాలుగా వాడుకలో ఉన్న సైకిల్‌యొక్క ప్రత్యేకత దీర్ఘాయువు బహుముఖ ప్రజ్ఞను గుర్తించిందన్నారు. సైకిల్ సరళమైన నమ్మదగిన శుభ్రమైన పర్యావరణానికి సరిపోయే స్థిరమైన రవాణా సాధనం అన్నారు. ఉద్యోగస్థులు అందరు వారంలో ఒకరోజు అఫీసుకు సైకిల్ మీద వస్తే ఇంధనం ఆదా, కాలుష్య నియంత్రణ చేయడంతో పాటు మన గుండె ఆరోగ్యం కూడ పదిలంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఇంచార్జీ ప్రిన్సిపాల్ డా.జెఎండి షఫి,యూనివర్శిటి ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.వెంకటప్ప, సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా సామూహిక సత్యనారాయణ వ్రతం



**నందికొట్కూరు,జూన్ 3,ప్రభాతవార్త:** శోభ కృతు నామ సంవత్సరం జేష్ట మాసం ఏరువాక పౌర్ణమి సంధర్భంగా శనివారం ఉదయం 10 గంటలకు సామూహిక శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం శ్రీశ్రీ చక్ర సహిత శ్రీమత్ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవస్తానం నందు ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. పూజలో పాల్గొనే వారికి యువజన సంఘం వారు పూజా సామాగ్రి ఉచితంగా అందజేయడంతో అత్యధిక జంటలు పాల్గొని వ్రతం చేశారు. మధ్యాహ్నం భక్తులకు తీర్థ అన్న ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యం సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మిడుతూరు మండలంలో ఆర్డీఓ.....



**మిడుతూరు, జూన్03, ప్రభాతవార్త ;** మిడుతూరు మండలంలో ఆర్డీఓ దాసు శనివారం పర్యటించారు. ముందుగా రోళ్లపాడు వన్యప్రాణి సంరక్షన కేంద్రానికి సంబంధించిన అటవీశాఖకు పొలం కేటాయింపులో భాగంగా పొలాన్ని ఆర్డీఓ దాసు పరిశీలించారు. ఇటీవల నందికొట్కూరు మండలం దాముగట్ల సమీపంలో హైవే నిర్మాణంలో భాగంగా ఆత్మకూరు అటవీశఖ పరిధిలోని పొలంలో హైవే రహదారి వెళ్తుంది. దీంతో అటవీశఖకు చెందిన పొలం హైవేలో పోవడం వల్ల ఇక్కడ అటవీశాఖకు చెందిన పొలం ఎంత పోతుందో అంత పొలం రోళ్లపాడు వన్యప్రాణి సంరక్షన కేంద్ర పరిధిలోని సమీపంలోని ప్రభుత్వ భూమి అటవీశాఖకు కేటాయించే పనిలో భాగంగా ఆర్డీఓ దాసు ఆ పొలాలను పరిశీలించారు. అదే విధంగా హైవే నిర్మాణానికి కంకర అవసరం కావడంతో సంబంధిత నిర్వాహకులు కంకర కోసం స్థలం చూపించాలని ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కూడా ఆర్డీఓ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిరాజుద్దీన్, డీఆర్ఓ తాహిర , ఆర్ఐ మహ్మద్‌హుసేన్, సాంచరి ప్రొజెక్టర్ వాసు, రెవెన్యూ, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గడిగరేవులలో ఓటర్ వెరిఫికేషన్



**గడివేముల, జూన్03, ప్రభాతవార్త ;** టీడీపీ పార్టీ ఆదేశాల మేరకు ఓటర్ వెరిఫికేషన్‌లో భాగంగా మండలంలోని గడిగరేవుల గ్రామంలో టీడీపీ నాయకులు రాచమల్లు శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారంనాడు టెలిగ్రామ్ మై బోట్‌లో ఓటర్ వెరిఫికేషనన నిర్వహించారు. ఈ సందర్భంగా రాచమల్లు శ్రీనివాసులు మాట్లాడుతూ సంక్షేమం పేరుతో పది రూపాయాలు ఇచ్చి రూ.వంద దోచుకోవడం వంటి తెలివితేటలు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీకి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయఢంకా మోగించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జి మురళీ, నియోజకవర్గ ఐటీడీపీ వైస్ ప్రెసిడెంట్ బీవీన్ రాజు, శ్రీను, ప్రతాప్‌లు పాల్గొన్నారు.

## జగనన్న గృహాలను వేగవంతము చేయండి



**కోవెలకుంట్ల, జూన్ 3,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వంకోట్లు వ్యయం చేసిన పేదలకు గూడు వసతి కల్పిస్తున్నదని లబ్దిదారులు వాటి నిర్మాణము వేగ వంతము చేయాలని తహశీలుదారు పుష్పకుమారి, యంపిడిఓ దౌలాలు కోరారు. శనివారము పట్టణంలోని లేఔట్ కాలనీలో, అలాగే యస్ఆర్‌బిసి కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను వారు పరిశీలించారు. ఈసందర్భముగా వారు మాట్లాడుతు లబ్దిదారులు గృహాల నిర్మాణాలను వేగవంతము చేయాలని చెప్పారు.

## పదోన్నతుల తుది జాబిత

**కర్నూలు విద్య, జూన్ 3, ప్రభాతవార్త:** జిల్లాలో పనిచేయుచున్న సెకండరీ గ్రేడ్ టీచర్లు (తెలుగు, ఉర్దు, కన్నడ) వారికి పాఠశాల సహాయకుల పదోన్నతుల తుది జాబితాను జిల్లా విద్యాశాఖాధికారి కర్నూలు వారి అధికారిక వెబ్ సైట్ డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.డిఇఓకెఆర్ఎన్ఎల్13.బిఎల్ఓజిఎస్‌పిఓటి.కమ్ నందు పొందుపరచడమైంది. కావునా ఈజాబితాను చుసుకోగలరని తెలియజేయడం జరిగింది.

## బాల్యవివాహాలను అరికట్టాలి



**ఆదోని రూరల్,జూన్ 3,ప్రభాతవార్త :** మండలంలో బాల్య వివాహాలను అరికట్టాలని ఎంపిడిఓ గీతావాణి, తహశీల్దార్ వెంకటలక్ష్మిలు అన్నారు. శనివారం మద్యాహ్నం 3గంటలకు మండలస్థాయి బాల్య వివాహాలను నిరోధించడం అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్స్,పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్‌రెడ్డి,ఎంపిటిసిలు, సర్పంచ్‌లు,స్థానిక నాయకులు,మహిళా పోలీసులు,ఆరోగ్య సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. బాల్య వివాహాలను ఎలా అరికట్టాలనే అంశంపై అవగాహన కల్పించారు.

## ఏళ్ళతరబడిన చెట్టును నరకడం అధికారులకు తగునా?



**నంద్యాల హాస్పటల్, జూన్ 3, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా శ్రీనివాససెంటర్‌లో ఉన్న స్టేట్ బ్యాంకు మెయిన్ బ్రాంచిలో వందల సంవత్సరాల నుంచి ఉన్న మహావృక్షాన్ని బ్యాంకు అధికారులు నేలకూల్చారు. ఈచెట్టు ఏవరికి అడ్డువచ్చిందో తెలియదు కానీ ఈచెట్టు ఎంతో మందికి నిలువ నీడను ఇవ్వడమే కాకుండా పర్యావరణాన్ని కూడ సమతల్యంగా కాపాడిన చెట్టును బ్యాంకు అధికారులు నరికివేశారు. ప్రభుత్వాలు మొక్కలు పెంచండి, చెట్లను కాపాడండి అని చెబుతుంటే ప్రభుత్వ అధికారులే ఇలా ప్రకృతిని నాశనం చేస్తుంటే ప్రజలు ఇలాంటి వాటిని ఏవిధంగా అర్థం చేసుకోవాలి. ఇలా మహావృక్షాలు నేలకూలుతుంటే ఫారెస్టు అధికారులు చోధ్యం చూస్తున్నారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొన్ని సంవత్సరాలు క్రితం ఎస్‌బిఐ అధికారులు బ్యాంకు ముందు వున్న ఇలాంటి మహావృక్షాన్ని నేలకూల్చారు. ఇలాంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రైలు ప్రమాదంలో మృతులకు, బాధితులకు తక్షణమే సహాయం చేయాలి

**కల్లూరు, జూన్ 3, ప్రభాతవార్త:** ఒరిస్సాలోని బాలేశ్వర్ జిల్లాలో మూడు రైళ్ల ఒకదానికొకటి ఢీకొన్న ఘటన యావత్తు భారతదేశాన్ని తీవ్రంగా కలిచివేసింది. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపీడబ్ల్యుజెఎఫ్) కల్లూరు మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పిజి వెంకటేశ్వర్లు, పరమేష్ అధ్వర్యంలో శనివారం కల్లూరుమండల జర్నలిస్టులు ఫోటో గ్రాఫర్లతోకలిసి కల్లూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రమదంలో మృతిచెందిన అవమరవీరులకు క్రొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి ఘన నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమానికి నగర సహాయ కార్యదర్శి మల్లిఖార్జున, పాణ్యం నియోజకవర్గ కార్యదర్శి నీలం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వి విజయ్‌కుమార్, సహాయకార్యదర్శి నాగేంద్రలు మాట్లాడుతూ భారత రైల్వే చరిత్రలోనే అతిపెద్ద ప్రమాదాల్లో ఒకటిగా నిలిచిన ఈప్రమాదం నిలిచిందన్నారు.ఇప్పటికే కేంద్రప్రభుత్వం, రైల్వే అధికారులుచేపట్టిన సహాయక చర్యలు అభినందనీయమని కొనియాడారు. ప్రమాద ప్రాంతంలో సహాయక చర్యలు పెద్దఎత్తున అధికారులు, కార్మికులు పాల్గొని సేవలు అందించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. మృతిచెందిన కుటుంబాలకు బాధితులకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా వారి కుటుంబాలకు తక్షణమే సహాయం అందించి అదుకోవాలని ఏపీజెడబ్ల్యుజెఎఫ్ కల్లూరు మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎపీడబ్ల్యుజేఎఫ్ మండల నాయకులు మధు, వరుణ్‌కుమార్, చైతన్యయాదవ్, నాగేంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ ఆసుపత్రిలో అత్యాధునికమైన పరికరాలతో వైద్య చికిత్సలు

**పత్తికొండ,జూన్ 3,ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీరామ ఆసుపత్రి నందు అత్యాధునికమైన పరికరాలతో రోగులకు వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని శ్రీరామ ఆసుపత్రి ఎండి నీలకంఠ,వైద్యురాలు కల్పనలు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ సమీప గ్రామాల ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా మా ఆసుపత్రి నందు ఉచిత ఆపరేషన్లు,సాదారణ కాన్పులు,సిజేరియన్ ఆపరేషన్లు,పిల్లలు కాకుండ ఆపరేషన్లు,ఆపెండిసైటిస్, హెర్నియా మొదలగు ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేయబడతాయన్నారు. ఆపరేషన్ అనంతరం ఆసరా పథకం ద్వారా రూ.5వేలు నగదు పేషెంట్ అకౌంట్ నందు జమచేయడం జరుగుతుందన్నారు. గర్భిణీస్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ కల్పన 24గంటలు అందుబాటులో ఉంటారన్నారు. చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రాజేష్ ప్రతిరోజు ఉదయం 10గంటల నుండి 2గంటల వరకు మద్యాహ్నం 4గంటల నుండి 7గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. గుండె వైద్య నిపుణులు డాక్టర్ రాఘవేంద్ర మొదటి గురువారం,మూడో గురువారం అందుబాటులో ఉంటారని,ఎముకల డాక్టర్ రాఘవ ప్రతి సోమవారం అందుబాటులో ఉంటారన్నారు. అత్యాధునికమైన క్లినికల్ లేబొరేటరీ, ఈసిజీ, డిజిటల్ ఎక్స్‌రే 24గంటలు అందుబాటులో ఉంటాయన్నారు.

## తెర్నేకల్‌లో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

**దేవనకొండ,జూన్ 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజలు,రైతులు ఎంతో ఆనందం పండుగను జరుపుకున్నారు. మంచి పంటలు పండాలి,రైతులు సంతోషంగా జీవించాలని ఆ గ్రామ సర్పంచ్ అరుణ్‌కుమార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ్‌కుమార్,మండల అధ్యక్షులు దాసరి లక్ష్మీదేవి భర్త దాసరి లుముంబ, ఉప సర్పంచ్ సులోచనమ్మ భర్త బెల్ ఈరన్న,ఎంపిటిసి నామాల శ్రీనివాసులు,గ్రామ పెద్ద కొత్త కాపు మధుసూదన్‌రెడ్డి,మాజీ ఎంపిటిసిలు చాప ఈరన్న,వాల్మీకి రాఘవేంద్ర,వైసిపి కార్యకర్తలు,ఎం నాగన్న,దుమ్ము హనుమంతు,కుమ్మరి మోహన్,చాకలి తిమ్మప్ప,మాల పెద్దయ్య,పురుషోత్తం రెడ్డి,గ్రామప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## మండల వ్యవశాఖ అధికారిగా పవన్‌కుమార్



**వెలుగోడు,జూన్ 5,ప్రభాతవార్త:** వెలుగోడు మండల వ్యవసాయశాఖ అధికారిగా ఆర్.పవన్‌కుమార్ నియ మితుల య్యారు. శనివారం భాధ్యతలు చేపట్టిన ఏఓను రైతు భరోసా కేంద్ర సిబ్బంది మర్యాద పూర్వకంగా ఆయన కలిసారు.గతంలో కోవెల కుంట్లలో టెక్నికల్ ఏఓగా పనిచేస్తు బదిలీలో భాగంగా ఇక్కడికి వచ్చారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు అందరు సమిష్టిగా రైతుల సమ స్యల పరిష్కా రానికి కృషి చేద్దామని రానున్న ఖరీఫ్ సీజన్‌కు సంభందించిన విత్తనాల పంపిణి, ఎరువులపై వారితో చర్చించారు.

## విశేషంగా శ్రీస్వామి అమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు,జూన్03,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో ఉదయానికి పౌర్ణమి ఘడియలు రావడంతో సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిసూ ్త అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహ గణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడిం ది. ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.



## ఉపాధి కూలీ కుటుంబాన్ని ఆదుకోవాలి

**కొత్తపల్లి,జూన్ 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని శివపురం గ్రామానికి చెందిన పుల్లయ్యగౌడ్ అనే ఉపాధి కూలీ ఇటీవలే గుండెపోటుతో మృతి చెందాడని అతని కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమాయ కార్యదర్శి ఎన్. స్వాములు డిమాండ్ చేశారు. శనివారం ఆయన పుల్లయ్యగౌడు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లా డుతు ఎండలు తీవ్రంగా ఉన్నాయని పనులు జరుగుతున్న ప్రాంతంలో ఎలాంటి వసతులు లేవని దీనికి కూలీలు బలి అవుతున్నారని, ఉపాధి కూలీలకు భధ్రత కరువైందని, ఇప్పటికైన సంభంధిత అధికారులు స్పందించి అన్ని వసతులు కల్పించాలని కోరారు. నాయకులు జి.దాసు, చిన్నయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ మాడవీదులను పరిశీలించిన ఉపముఖ్యమంత్రి



**శ్రీశైలంప్రాజెక్టు,జూన్03,ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలోని ఆలయ పశ్చిమ,ఉత్తర మరియు తూర్పు మాడవీధులను(శివవీదులను) ఏపి ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ,ఆలయ ఈఓ ఎస్.లవన్నతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లడుతూ గ్యాలరీ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం వారు ఉత్తర మరియు తూర్పుమాఢవీధిలో (రాజగోపురానికి ఎడమవైపు ప్రాంతం)ప్రాకార కుడ్య శిల్పాలను పరిశీలించారు.ఈ ప్రాకార కుడ్య శిల్పాల ఛాయచిత్రాలను తీయించి ఫోటో డాక్యూమెంటేషన్ చేయాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో సహాయ కార్యనిర్వహణాదికారులు హరిదాసు,మోహన్,ఈఈ రామకృష్ణ,శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్‌కుమార్,ఇన్‌చార్జ్ డిఈ,ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## సి.యం.రిలీఫ్ ఫండ్ ఓ వరం



**కొత్తపల్లి, జూన్ 3,ప్రభాతవార్త:** పేదలకు సి.యం.రిలీఫ్ ఫండ్ ఓ వరం లాంటిదని సర్పంచ్ షేక్ నాజియా అన్నారు. గత సంవత్సరం ఎదురుపాడు గ్రామానికి చెందిన పింజరి మేరాంభీ ప్రమాదానికి గురి అయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో ఆయన సి.యం.రిలీఫ్ పండ్ ద్వారా ఆమె ఆర్థిక సహాయం వచ్చేలా చేయడం ద్వారా వచ్చిన రూ.40వేల చెక్కును మేరాంభీకి శనివారం గ్రామ సర్పంచ్ అందజేశారు.

## రైతు భరోసా కింద నిధులు విడుదల

**కోడుమూరు, జూన్ 3, ప్రభాతవార్త :** రైతు భరోసా పథకం కింద మండలంలో 89వేల 356 మంది రైతులకు పంటల పెట్టుబడులకు నిధులు మంజూరు అయినట్లు కోడుమూరు వ్యవసాయ అధికారి రవిప్రకాష్ తెలిపారు. విడుదల అయిన భరోసా నిధులు రైతులకు వారం రోజులల్లోగా వారి ఖాతాలలో జమ అవుతాయని చెప్పారు. ఈ నెల 1 వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పత్తికొండలో త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్‌కు ప్రభుత్వం రైతులకు పంట పెట్టుబడులకు ప్రతి ఏటా అందిస్తున్న రైతు భరోసా నిధులను విడుదల చేశారని పేర్కొన్నారు. ఒక్కొక్క రైతుకు 5వేల 500 రూపాయలను అందిస్తుందని,వీటితో రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఈ సీజనలో సాగు చేసుకునే రైతులకు వేరు శనగ విత్తనాలను 40 శాతం సబ్సిడీతో అందిస్తున్నామన్నారు. వేరు శనగ విత్తనాలు కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంటాయన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

**పత్తికొండ,జూన్ 3,ప్రభాతవార్త :** పత్తికొండ గ్రంధాలయ శాఖ ఆద్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించినట్లు గ్రంధాలయ అధికారి ఎస్ రాంకుమార్ తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సమ్మర్ క్యాంపు సందర్బంగా మీకు నచ్చిన పూలు అనే విషయంపై పోటీలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి సెయింట్ జోసెఫ్ బ్యాంక్ టీచర్ చిన్నారావు హాజరై ఈ పోటీలను పర్యవేక్షించారు. డ్రాయింగ్ ఎలా వేయాలి అనే విషయంపై మెలకువలు నేర్పుతానని తెలియజేశారు.

# జాతీయ రహదారుల భూసేకరణ పంపిణి వారంలో పూర్తిచేయాలి

**- రాష్ట్ర ఆర్అండ్‌బి అండ్ సెక్రెటరీ, జిల్లా స్పెషల్ అఫీసర్**

**నంద్యాల, జూన్ 3, ప్రభాతవార్తప్రతినిధిః** జాతీయ రహదారులకు భూసేకరణ పూర్తిచేయడంతో పాటు సంబంధిత ప్రాజెక్టు పనులు పూర్తి అయ్యేంతవరకు రెవిన్యూ అధికారులు పూర్తి బాధ్యత తీసుకోవాలని జిల్లా స్పెషల్ అఫీసర్ రాష్ట్ర రోడ్డు రవాణా, మరియు భవనాల శాఖ సెక్రెటరీ పిఎస్ ప్రదు య్మ్న సంబంధిత అధికారులను అదేశించారు. కలెక్టరేట్‌లోని విసి కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టరు డా.మనజీర్‌జిలాని సమూన్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. జేసి టి నిశాంతి, నంద్యాల డోన్ ఆర్డీఓలు శ్రీనివాసులు, వెంకటరెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర సెక్రెటరీ మాట్లాడుతూ జిల్లాలో ఎన్‌హెచ్ఎ 340బి కింద సోమయాజులపల్లె నుంచి డోన్ వరకు నాలుగు లైన్ల రహదారిలో 52.74 హెక్టార్లలో ఉన్న భూములకు త్రీజి అవార్డులు నెలరోజుల్లో పాస్‌అయ్యేలా చర్యలు తీసుకోవాలని డోన్ ఆర్డీఓను అదేశించారు. ఎన్‌హెచ్ 167కె జాతీయ రహదారికి సంబంధించి ప్యాకెజి-4 కింద కల వ్యకుర్తి నుంచి నంద్యాల వరకు సేకరించిన భూములకు పరిహారం చెల్లింపు అంశాలపై మార్కెట్ ధర నిర్ణయించి రైతుల్లో అవగాహన పెంచాలని జేసికి సూచించారు. జాతీయ రహదారి 340సికి సంబంధించి నందికోట్కూరు నుంచి ఆత్మకూరు వరకు సేకరించిన భూములకు అవార్డు పాస్‌అయిన రైతులకు రూ.40 కోట్లు వారం రోజుల్లో పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారి ప్రాజెక్టు డైరెక్టరు తరుణ్‌ను అదేశించారు. సమావేశంలో ఎన్‌హెచ్ ప్రాజెక్టు డైరెక్టర్లు ఆర్అండ్‌బి ఎస్ఈ శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 15 వరకు జి-20 ఎడ్యుకేషన్ డిజిటల్ విద్యపై వర్కుషాపు : డిఇఓ



**నంద్యాల విద్య, జూన్ 3, ప్రభాతవార్తః** జిల్లాలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో నేటి నుంచి ఈనెల 15వ తేది వరకు "జస్ బాగిదార్" ఎఫ్ఎల్‌సి ఎగ్జిబిషన్ కార్య క్రమాన్ని ప్రతిపాఠశాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి సమగ్ర శిక్ష జిల్లా పథక సమన్వయ కర్త ఎం అనురాధ తెలిపారు. శనివారం ఆమెమాట్లాడుతూ జిల్లాలోని మండల విద్యాశాఖాధికారులు ప్రతి ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈకార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. జాతీయ విద్యావిధానంలో భాగంగా జి-20 ఎడ్యుకేషన్ వర్కుగ్రూప్ కార్యక్రమాలపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి మండలం నుంచి బెస్ట్ అఫ్ త్రీ స్థాయిలో ఈనెల 6లోపల పోటీలు నిర్వహించాలన్నారు. ప్రతి పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, పాఠశాల సంసిద్ధత వేళ సాంకేతిక వినియోగం, అడియో, విడియో విజువల్స్ కథలు చెప్పడం నృత్యాలు నిర్వహించడం, సైకిల్ ర్యాలీలు నిర్వహించడం, క్విజ్,వ్యాసరచన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

**ఎన్ఎంఎంఎస్ ఫలితాలు విడుదల:** ఫిబ్రవరి 5వ తేది రాష్ట్రవ్యాప్తంగా జాతీయ ఉపకార వేతన పరీక్షకు సంబంధించిన ఎన్ఎంఎంఎస్ పరీక్ష ఫలితాలు విడుదల చేయబడ్డాయి. ఫలితాలు వెబ్‌సైట్ నందు తెలుసుకోవచ్చని డిఇఓ అనురాధ తెలిపారు. జాతీయ విద్యామంత్రిత్వశాఖ న్యూఢిల్లీ వారి నియమాల ప్రకారం ఎంపికైన విద్యార్థులు ఏదైనా జాతీయ బ్యాంకు నందు విద్యార్థి పేరున సేవింగ్ అకౌంట్ తీసుకొని తండ్రి, లేద జాయి ంట్ అకౌంట్ చేయాలి. సెవింగ్స్ అకౌం ట్ కాకుండా వేరేవిధమైన అకౌంట్‌లు పనిచేయవన్నారు. విద్యార్థి పేరు, తండ్రి పేరు, పుట్టిన తేది, మెరిట్‌కార్డులో ఉన్న విధంగానే అధార్‌కార్డులో, బ్యాంకు పాస్ బుక్‌లో అక్షరాలు తేడాలేకుండా ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు.

పదవ తరతగతి అడ్వాన్స్‌డు సప్లమెంటరి పరీక్షల్లో 611 మంది విద్యార్థులు గైర్హాజరు: రాష్ట్రవ్యాప్తంగా పదవతరగతి అడ్వాన్స్‌డు సప్లమెంటరీ పరీక్షలు శనివారం హిందీ పరీక్ష ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టంగా నిర్వహించినట్లు డిఇఓ అనురాధ తెలిపారు. జిల్లాలోని 47 పరీక్ష కేంద్రాల్లో 2168 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 1557 మంది విద్యార్థులు హాజరయ్యారు. డిఇఓ 3 పరీక్ష కేంద్రాలు, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు 14 పరీక్ష కేంద్రాలను, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనరు రెండు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

# అతివేగం ప్రాణానికి ముప్పు

**- నిబంధనలు పాటిస్తు క్షేమంగా గమ్యస్థానం**

**- సమిష్టి కృషితో ప్రమాదాలు నివారణ**



**నంద్యాల క్రైం, జూన్ 3, ప్రభాతవార్తః** అతివేగం, అజాగ్రత్తగా వాహనాలు నడిపి నిండుగా నూరేళ్ల బ్రతకాల్సిన విలువైన ప్రాణాలకు ముప్పుతెచ్చుకోవద్దని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తు క్షేమంగా గమ్యస్థానం చేరాలని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. మైనర్లకు మరియు లైసెన్స్ లేనివారికి ఏదైనా వాహనం ఇస్తే సదరు వాహనం వల్ల ప్రమాదం జరిగినా మరిణించినా కారణం సదరువాహనం, ఇచ్చిన యజమాని, తల్లిదండ్రులు, గార్డియన్లపై 304 ఐపి సెక్షన్ కింద కేసులునమోదు చేయబడతాయని నేరం రుజువైతే 304,308 ఐపిసి కింద 10 సంవత్సరాలు, 7 సంవత్సరాలు శిక్షకు గురవుతారన్నారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా పోలీస్ యంత్రాంగం సమిష్టి కృషితో ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. జిల్లావ్యాప్తంగా స్పెషల్‌డ్రైవ్ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యల వివరాలను విడుదల చేశారు. వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ వారిపై 1140 కేసులు, హెల్మెట్ ధరించకుండా ద్విచక్రవాహన చోధకులపై 1876 కేసులు, అదేవిధంగా మైనర్లపై 63 కేసులు, రాంగ్‌రూట్ వెళ్లిన వారిపై 44 కేసులు, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడిపినవారిపై 516 కేసులు, రికార్డులు సరిగాలేని వాహనాలపై 1074, సీట్‌బెల్ట్ ధరించకుండా ఉన్న వారిపై 163 కేసులు, అతివేగంతో వెళ్లిన వాహనాలపై 51, ఓవర్‌లోడ్‌తో వెళ్లిన వాహనాలపై 62 కేసులు, త్రిబుల్ రైడింగ్, రాంగ్ పార్కింగ్ 2058 కేసులు నమోదు అయ్యాయన్నారు. త్రీవిలర్ వాహనాలపై 1128, డ్రంక్ అండ్ డ్రైవ్ 689 వెలసి మొత్తం 4.68,706 ఈ చలానాలు పెండింగ్‌లో ఉండగా గత నెలలో 3870 ఈచలానాలు రూ.10,98,485లను రికవరి చేశామన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు 100కు సమాచారం చేరవేయాలని ప్రజలను కోరారు. జిల్లా వ్యాప్తంగా బ్లాక్ స్పాట్, స్పీడ్ బ్రేకర్లు, ఉంచాలని అధికారులకు సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రతే ్యక దృష్టిపెట్టాలన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలన్నారు.

# పాఠశాలలు తెరిచేలోపు నాడు నేడు పనులు పూర్తి చేయాలి

**- లేనిచో చర్యలు - జిల్లా కలెక్టరు**



**నంద్యాల విద్య, జూన్ 3, ప్రభాతవార్తః** రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల అధునీకరిస్తు విద్యార్థుల సౌకర్యార్థం కోట్లాది రూపాయలు నాడు నేడు కింద ఖర్చుచేస్తుందని ఇందుకు అధికారులు శ్రద్ధవహించి ఈనెలాఖరులోపల నాడు నేడు పనులు పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అధికారులను అదేశించారు. శనివారం నంద్యాల పట్టణం పురపాలక ఉన్నత పాఠశాలలో నిర్మాణంలో ఉన్న తరగతి గదులను పరిశీలించారు. పాఠశాలకు దాదాపుగా రూ.10 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని వీటిని ఉపయోగించుకొని అదనపు తరగతి గదుల నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలన్నారు. పాఠశాలలో జరుగుతున్న పనులపై అసక్తి కనబరిచి ఫ్లోరింగ్ ఈవిధంగా ఉండడం ఏమిటంటూ ప్రశ్నించారు. నాసిరకపు పనులు చేస్తే చుస్తు ఉరుకునేది లేదని హెచ్చరించారు. ఇంజనీర్‌ను పిలిపించి పనులు ఇలా ఉంటూ ఎలా అంటూ ప్రశ్నించారు. ప్రధానోపాధ్యాయులు చలపతిని పిలిపించి ఈ పదిరోజుల్లో పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. మున్సిపల్ కమిషనరు రవిచంద్రారెడ్డి, ఇంజీరింగ్ అధికారులు, డిప్యూటి డిఇఓ మహబూబ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# అత్త, మామపై అల్లుడి దాడి.....

**- పోలీసులకు ఫిర్యాదు**





**ఆదోనిటౌన్, జూన్03, ప్రభాతవార్త ;** పట్టణంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శాంతి ఎస్టేట్‌లో నివాసముంటున్న అత్త, మామ, భార్య, బామ్మర్ది దాడికి గురై ఆస్పత్రి పాలయ్యారు. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు శాంతి ఎస్టేట్‌లో నివాసముంటున్న మామ విరుపాక్షి, అత్త శివలీల, భార్య లక్ష్మి, బామ్మర్ది వివేక్‌తో పాటు బంధువులు చెన్నప్ప, లక్ష్మి, సరోజమ్మ గత రాత్రి ఇంట్లో నిద్రిస్తున్నారు. అయితే మాచనూరుకు చెందిన అల్లుడు శివరాజ్ మద్యం మత్తులో ఇంటికొచ్చాడు. భార్యా భర్తలిద్దరూ గొడవపడ్డారు. కుటుంబ సభ్యులు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అంతటితో ఆగకుండా కుటుంబ సభ్యులతోనే గొడవకు దిగాడు. ఇరువురి మధ్య గొడవ చిలికి చిలికి గాలివానలా మారింది. ఇంటి పక్కన ఉన్న రాయిని తీసుకుని రాయితీతో అందరినీ చావబాదాడు. దాడి అనంతరం అల్లుడు పరారయ్యాడు. గాయపడిన అత్త, మామ, భార్య, బంధువులు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చేరారు. చికిత్స పొందుతూ టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ శ్రీనివాసనాయక్ తెలిపారు.

# పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు..లేబర్ ఆసిస్టెంట్ కమిషనర్



**ఎమ్మిగనూరు క్రైం, జూన్ 03, ప్రభాతవార్తః** బాలల మోహాల్లో చిరునవ్వులు చిందించడమే లక్ష్యంగా ఏటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. పలు సంక్షేమ పథకాలు కూడ అమలు చేస్తున్నాయి. ఇదే క్రమంలో బందీగా మారుతున్న బాల్యాన్ని..వెట్టి నుంచి విముక్తి కల్పిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం వైపు నిడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవద్దని, అలా పనిలో పెట్టుకుంటే యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తప్పవని లేబర్ ఆసిస్టెంట్ కమిషనర్ శారద పలు దుకాణ యాజమాన్యులనుహెచ్చరించారు. శనివారం ఎమ్మిగనూరు పట్టణంలోని పలు దుకాణాలను స్థానిక పట్టణ పోలీసుల సహకారంతో తనిఖీలు చేశారు. ఇందులో కొంతమంది పిల్లలతో దుకాణాల యాజమాన్యం తక్కువ వేతనం ఇచ్చి వెట్టి చాకిరి చేయించుకుంటున్నట్లు సమాచారం తెలుసుకొని పిల్లల తల్లిదండ్రులను పిలిపించి వారికి హెచ్చరికలు జారీ చేశారు. కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ చేసి అప్పగించారు. యజమానులపై కార్మిక చట్టాలను ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. డిస్టిక్ చైల్డ్ లేబర్ ఆఫీసర్ ఎస్వీ.రాఘవేంద్ర, ఐసిటిఎస్ నరసింహులు, నవయూత్ ఆసోసియేషన్ నారాయణ, చైల్డ్ వెల్ఫేర్ కమిటి మెంబర్ మురళి కృష్ణలు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో రోగులతో కలెక్టరు ముఖాముఖీ

**నంద్యాల, జూన్ 3, ప్రభాతవార్తః** నంద్యాల ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో డాక్టర్లు అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ వైద్యాధికారులను అదేశించారు. శనివారం ఆసుపత్రిని అకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలియ తిరిగి రోగులకు అందుతున్న సేవలు అడిగి తెలుసుకున్నారు. మాత శిశుసంరక్షణ వార్డులను పరిశీలించి అక్కడ తల్లిబిడ్డలకు అందుతున్నసేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అపరేషన్ థియోటర్‌లో అందుతున్న సేవల గురించి పెషెంట్లను అడిగారు. ఎముకలవార్డు, ఆరోగ్యశ్రీవార్డు జనరల్ వార్డులను తనిఖీ చేశారు. రోగులతో ముఖాముఖీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర మందులను ఎపీఎంఎస్ఐడిసి నుంచి తెప్పించుకోవాలని కలెక్టరు సూచించారు. ఆసుపత్రికి కేటాయించిన సోలార్ సిస్టం పనితీరును అడిగారు. రోగులను పలు ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. ఓపిలోని సిబ్బందిని మందులు ఇస్తున్నవారిని థియోటర్లను ఎక్స్‌రేలను పరిశీలించారు. సమావేశంలో సూపరింటెండెంట్ వరప్రసాద్,డిఎంఅండ్‌హెచ్ఓ డా.రాగిరి వెంకటరమణ, డా.మహబూబ్‌బాష, ఆర్ఎంఓ హరి,డిసిహెచ్ఎస్ డా.జఫ్రుల్లా, నర్సింగ్‌సూపరింటెండెంట్ శ్రీమతి గ్రేసీ తదితరులు పాల్గొన్నారు.



# అవోపా ఆధ్వర్యంలో చేపట్టిన వైద్యశిబిరానికి విశేష స్పందన

**- అవోపా సేవలను మెచ్చుకున్న రోగులు**



**ఆదోనిలీగల్, జూన్03, ప్రభాతవార్త ;** ఆర్యవైశ్య అఫీషియల్స్ మరియు ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా) మరియు అవోపా మహిళా విభాగ్ ఆదోని వారి ఆధ్వర్యంలో విశ్వభారతి ఆస్పత్రి కర్నూలు సహకారంతో కాకుబాల్ నగేష్ వారి సౌజన్యంతో ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్యశిబిరం శనివారం నిర్వహించారు. స్థానిక వాసవీ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ శిబిరానికి విశేషంగా 853 మంది రోగులు కంటి చూపును చెక్ చేయించుకున్నారు. ఇందులో 258 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు అవోపా ప్రెసిడెంట్ వంకదారు శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. వీరందరికీ ఉచితంగా ఆపరేషన్లు, మందులు, కంటి అద్దాలు ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు వంకదారి శ్రీనాథ్‌గుప్తా, మిరియాల శ్రీధర్, సభ్యులు ప్రతాప్, ఈరన్న, రత్నయ్య, రంగనాయకులు, రాంప్రసాద్, రమేష్, మహిళా విభాగ్ కార్యదర్శి మమతాశ్రీ, సంతోషి తదితరులు పాల్గొన్నారు. కంటి వైద్యశిబిరంలో పాల్గొన్న రోగులు అవోపా వారి సేవలను కొనియాడారు.

# రైల్వే ప్రమాద ఘటనలో మృతిచెందిన వారికి ఎమ్మెల్యే సంతాపం

**ఆదోనిలీగల్, జూన్03, ప్రభాతవార్త ;** ఒడిశా రాష్ట్రంలో జరిగిన రైల్వే ప్రమాద ఘటనలో 278 మంది దాకా చనిపోవడం బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అదేవిధంగా తీవ్ర గాయాలపాలైన 900 మంది క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మృతులకు సంబంధించి సమాచారాన్ని సమీకరించేందుకు తాడేపల్లి, ఏలూరు, నెల్లూరు ముఖ్యమైన పట్టణాల్లో హెల్ప్‌లైన్లను ఏర్పాటు చేసి ప్రయాణికుల ఆచూకీ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు.

# మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కలిసిన ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు



**కర్నూలు రూరల్,జూన్ 3,ప్రభాతవార్త :** కర్నూలు మండలంలోని నందనపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని మిలిటరీ కాలనీ సమీపాన ప్రేమగిరి మాతా పుణ్యక్షేత్రం సినయ్ డివైన్ ధ్యాన ఆశ్రమం ఏర్పాటు చేసి 25సం॥లు పూర్తయిన సందర్భంగా స్విలర్ జూబ్లీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపి మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్,వారి సోదరుడు ఆదిమూలపు సతీష్‌లను ఆయన స్వగృహం ఏ క్యాంపు నందు వెంకయ్యపల్లె ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు,గార్గేయపురం గ్రామస్తుడు వాల్మీకి గోవర్ధన్,వైసిపి మండల నాయకులు మర్యాదపూర్వకంగా శాలువా,పూలమాలతో సన్మానించి పూలబోకేలు ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ఆదోని రూరల్,జూన్ 3,ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో శరత్‌బాబు (28) అనే వ్యక్తి మృతిచెందిన సంఘటన పట్టణ శివారులోని 41అడుగుల ఆంజనేయ విగ్రహం సమీపాన అనాస్ వెహికల్ పార్కింగ్ యార్డు దగ్గర శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. పట్టణంలోని తిరుమలనగర్‌కు చెందిన శరత్‌బాబు అనే యువకుడు తన ఏపి21సిసి 1132 నంబరు గల మోటర్ సైకిల్‌పై నాగలాపురం నుండి ఆదోనికి వస్తుండగా అనాస్ వెహికల్ పార్కింగ్ యార్డు దగ్గరికి వచ్చేసరికి తన వెనుక వైపు నుండి ఏపి16టిడి 6299అను లారీ డ్రైవర్ అతివేగతం అజాగ్రత్తగా నడుపుతూ శరత్‌బాబు మోటర్ సైకిల్‌ను ఢీకొనగా శరత్‌బాబు మోటర్ సైకిల్ పై నుండి ఎగిరి రోడ్డుపై పడడంతో తీవ్రగాయాలయ్యాయి. నుదుటిపైన,చెవి,ముక్కులో నుండి రక్తం బయటకు రావడంతో చికిత్స నిమిత్తం ఆదోని ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు అప్పటికే మతిచెందినట్లు తెలిపారు. ఈ ప్రమాదానికి కారణమైన క్రిష్ణాజిల్లా గుడివాడకు చెందిన లారీ డ్రైవర్ ఎస్‌కె కరీముల్లాపై శరత్‌బాబు భార్య కురువ శాంతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# బ్యాటరీ వాహనాలను ప్రారంబించిన ఉపముఖ్యమంత్రి



**శ్రీశైలంప్రాజేక్టు,జూన్03,ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానంను సందర్శించే భక్తులు పంచమఠాల సందర్శనకుగాను 5 బ్యాటరీ వాహనాలను ఏర్పాటు చేస్తుండడంతో వాటిని ఏపి ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ చేతుల మీదుగా పూజాదికాలు నిర్వహించిన అనంతరం ప్రారంబించారు.తదుపరి ఉపముఖ్యమంత్రి జెండాను ఊపి ఈ వాహనాలను ప్రారంబించారు.సామాన్య భక్తులకు అందుబాటులో ఉండే విధంగా క్షేత్రం పరిదిలోని పలు మఖ్యప్రాంతాలకు నడపబడుతున్నాయి.అదే విధంగా వృద్దులకు మరియు దివ్యాంగుల కోసమై ఆరిట్టసి బస్టాండు నుండి సిఆర్ఓ ఆపీస ,ంగా-గౌరి సదన్,మల్లికార్జున సదన్,క్యూకాంప్లేక్స్ వరకు ఈ వాహన సదుపాయం కలి ్పంచబడుతుంది.ఈ కార్యక్రమంలో శ్రీశైలదేవస్థానం ఈఓ ఎస్.లవన్న, శ్రీస్వామివార్ల ప్రధానార్చకులు హెచ్.వీరయ్యస్వామి,శ్రీఅమ్మవారి ప్రధానార్చకులు పి.మార్కెండేయశాస్త్రి,సహాయ కార్యనిర్వహణాదికారి ఎం.హరిదాసు, ఈఈలు రామకృష్ణ,నరసింహారెడ్డి,డిఈలు,ఏఈలు తదితరులు పాల్గోన్నారు.

# భళా అర్జున్..

**:-మృతి చెందిన రైతు కుటుంబానికి స్వంతంగా సాయం..**

**:-ఇంటికి వెళ్లి రూ.10వేల నగదు అందజేత..**



**వందగల్లు(కోసిగి), జూన్ 3, ప్రభాతవార్త :** అర్జున్ అనే యువకుడు ఉదార స్వభావంతో శక్తి వంచన లేకుండా ఇతరులకు సాయం చేస్తూ భళా అర్జున్ అనిపించుకుంటున్నాడు.. ఇందులో భాగంగానే ఇటీవల పిడుగు పాటుకు మృతి చెందిన మాలదాసరి చిన్న వీరేష్ కుటుంబానికి శనివారం స్వంతంగా రూ.10వేలును మృతుడు భార్య రత్నమ్మకు అందించాడు.. పిడుగు పాటుతో రైతు మృతి చెందాడన్న విషయం తెలుసుకుని కోలామాన్‌పేట గ్రామానికి చెందిన అర్జున్ వందగల్లులో ఉంటున్న మృతుడు ఇంటికి వెళ్లి కుటుంబీకులను పరమర్శించి వారికి నగదును అందించి తన ఉదారత్వాన్ని చాటుకున్నాడు..తనకు ఆస్థిపాస్తులు లేకున్నా తన శక్తి మేర ఇలాంటి సాయంను చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తుండడంతో అర్జున్ అనే యువకుడిని చూసి అందరు శభాష్ అర్జున్ అంటూ ప్రశంసిస్తున్నారు..

# బెయిల్‌పై వచ్చిన జీవిత ఖైదీ ఆత్మహత్య



**వెలుగోడు,జూన్ 6,ప్రభాతవార్త:** జీవిత ఖైదీగా ఉన్న తెలుగు వెంకటరాముడు బెయిల్ పై ఇటీవలే వెలుగోడుకు వచ్చాడు. శుక్రవారం రాత్రి ఇంటిలో ఉన్న చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడడ్డాడు. క్రైం నెం.02/07 యు/ఎస్ ఐపిసి కేసులో 2016లో అయిదు మంది ముద్దాయిలకు జీవిత ఖైదు పడగా ముద్దాయిలు పెనుకొండ, కడప సెంట్రల్ జైలు నందు ముద్దాయిలుగా ఉన్నారు. ఇందులో ఏ5 ముద్దాయి తెలుగు వెంకటరాముడు(50) ఆరోగ్యం బాగాలేక (క్యాన్స ర్)హైకోర్టు నుండి బెయిల్ పొంది వెలుగోడు గ్రామానికి 18 రోజుల క్రితం వచ్చాడు. ఇంతలో అతను ఈ అఘాయిత్యానికి పాల్పడడ్డాడు. కుమారుడు శ్రీనువాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లుగా ఎస్సై జగన్‌మోహన్ తెలిపారు.

# శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు,జూన్03,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో ఉదయానికి పౌర్ణమి ఘడియలు రావడంతో సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్వఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.తరువాత కార్యక్రమంల నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు నిర్వహించారు.

# శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో కర్ణాటక మంత్రి



**మంత్రాలయం,మే 3,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటక ఇరిగేషన్ మంత్రి ఎన్ఎస్ బోస్‌రాజు శనివారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు,వెంకటేష్‌జోషి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,సిఐ శ్రీనివాసులు,ఎస్ఐ కిరణ్‌బాబు తదితరులు ఉన్నారు.